ఆలయ భూములను సాగు చేస్తున్న..

రైతులకు న్యాయం చేయాలి


కాస్తు కాలంలో రైతుల పేర్లనే రాయాలని కలెక్టర్‌కు వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న డీసీసీ అధ్యక్షుడు క్యామ మల్లేష్, తదితరులు

3 లో

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
20
బుధవారం 23 ఆగస్టు 2017



కలెక్టర్‌కు సీఎం ప్రశంసలు

బుద్వేల్‌లో రెడ్డి హాస్టల్ భూసేకరణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని కితాబు

రాజా బహదూర్ వెంకట్రామ్‌రెడ్డి 148వ జయంతి వేడుకల సందర్భంగా బుద్వేల్‌లో నిర్మిస్తున్న రెడ్డి హాస్టల్ నిర్మాణానికి సీఎం కేసీఆర్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ నిర్మాణానికి భూసేకరణ విషయంలో కలెక్టర్ రఘునందన్‌రావు ఎంతో చిత్తశుద్ధితో పనిచేశారని సీఎం ప్రశంసించారు. హాస్టల్ కోసం తక్కువకాలంలోనే మంచి ప్రాంతాన్ని ఎంపిక చేశారని అభినందించారు. ఆబిడ్స్‌లోని రెడ్డి హాస్టల్ ఇరుకుగా మారిందని దీనికోసం శివార్లలో స్థలం చూడాలని కలెక్టర్‌కు చెప్పగానే 'రాజా బహదూర్ వెంకట్రామ్‌రెడ్డి అంటే తనకూ అభిమానమేనని, నా సోదరి ఆ హాస్టల్‌లోనే చదువుకుందని, అక్కడ అవకాశం రాకుంటే ఆమె చదువుకునేది కాదని' తెలిపారన్నారు.

వివరాలు 20లో..



బుద్వేల్‌లో రెడ్డి హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సీఎం కేసీఆర్, పక్కన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు

కొత్త రేషన్‌కార్డుల

జాడేది..?

3 లో

- మూడేళ్లైనా చేతికి అందని ఆహార భద్రతకార్డులు
- జిల్లాల పునర్విభజనతో మళ్లీ కథ కంచికి..
- 5లక్షలకుపైగా లబ్ధిదారుల ఎదురుచూపులు



భూముల రీ సర్వే మ్యాప్‌పై చర్చ

ఎర్రకుంట రైతులతో అధికారుల సమావేశం

భూముల పొజిషన్‌లో తేడాపై తుదిరూపు



వివరాలు వెల్లడిస్తున్న అధికారులు

7 లో

ఆసరా..

అవస్థలు



- పింఛన్ కోసం తప్పని తిప్పలు
- తపాలా సేవకుల సమ్మెతో నిలిచిపోయిన పంపిణీ
- ఆందోళన ఎప్పుడు ఆగేనో.. డబ్బు ఎప్పుడు అందేనో..?
- తపాలా కార్యాలయాల వద్ద పింఛన్‌దారుల నిరీక్షణ
- నిధులు విడుదలైనా లబ్ధిదారులకు అందనివైనం..

జిల్లాలో ఆసరా పింఛన్ల కోసం లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. గ్రామీణ తపాలా సేవకులు సమ్మె చేపట్టడంతో నిధులున్నా ఈ నెల రావాల్సిన పింఛన్ డబ్బు ఆగిపోయింది. ప్రతి నెలా రెండో వారంలో తీసుకునే పింఛన్.. నేటి వరకూ రాకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. దీంతో రోజూ తపాలా కార్యాలయం చుట్టూ తిరుగుతూ.. పింఛన్ డబ్బు కోసం ఎదురుచూసి వెళ్లిపోతున్నారు. సమ్మె ఎప్పుడు ఆగేనో.. డబ్బు ఎప్పుడు వచ్చేనో అని వృద్ధులు ఆవేదన చెందుతున్నారు. పింఛన్ డబ్బుతోనే కాలం వెళ్లదీసే వారికి రోజు గడవడం కష్టంగా మారింది.. డబ్బు ఎప్పుడు ఇస్తారో అని సంబంధిత అధికారులను అడిగితే వారి నుంచి సమాధానమే రావడం లేదు.

వివరాలు 7లో..



మొయినాబాద్ పోస్టాఫీస్ వద్ద పింఛన్ల కోసం వృద్ధుల పడిగాపులు

విద్యుదాఘాతంతో..

రైతు మృతి

3



హరితహారంలో నాటిన ఈత మొక్కలను

తొలగించారని ఆందోళన

8

తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించిన గౌడ సంఘం నాయకులు

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

ఫిట్‌నెస్ లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- హైవేపై స్పీడ్ లేజర్ గన్స్ ఏర్పాటు
- మీర్జాగూడ సమీపంలో 100 టన్నుల వే బ్రిడ్జి
- ఏపనైనా నేరుగా కార్యాలయానికి రావాలి
- దళారులను ఆశ్రయించొద్దు
- వికారాబాద్ జిల్లా రోడ్డు రవాణా అధికారి దుర్గాదాస్



వికారాబాద్ అర్బన్ : ఫిట్‌నెస్ లేని వాహనాలు నడిపితే వాటిని సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జిల్లాలో ఎప్పటికప్పుడు వాహనాల తనిఖీలు చేపడుతున్నాం. జిల్లాలో మొత్తం 172 స్కూల్ బస్సులు ఉన్నాయి. ఈ బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు చేయడం జరిగింది. మరో 15 బస్సులు ఫిటినెస్‌కు రాలేదు. ఆ బస్సులు చాలా కాలం అయి ఉండవచ్చు. ప్రస్తుతం రోడ్డుపైన తిరుగుతున్న ప్రతి స్కూల్ బస్సుకు ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించాం. జిల్లావ్యాప్తంగా 27,797 ఆటోలు, 4335 సరుకుల రవాణా వాహనాలు, 36 టూరిస్ట్ వాహనాలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణించే వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుంది. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు మానవ తప్పిదాలే ప్రధాన కారణంగా చెప్పవచ్చు. మద్యం తాగి వాహనాలు నడపడం, అజాగ్రతగా వ్యవహరించడం వల్లే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇరుకు రోడ్ల వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరుగుతోంది. అదేవిధంగా మా శాఖ తరపున ఫిట్‌నెస్, రిజిస్ట్రేషన్‌కు వచ్చే ప్రతి వాహనం వెనుక కొన్ని సూచనలు, సలహాలను రేడియంతో అతికించేలా చర్యలు తీసుకుంటున్నాం. అదేవిధంగా ప్రధాన రోడ్లపై అక్కడక్కడ బ్యానర్ల ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతున్నాం. 18 సంవత్సరాల వయస్సు పూర్తయిన వారు తమ అడ్రస్, జన్మదిన, ఆధార్ ధ్రువపత్రాలు ఇచ్చి లెర్నింగ్ లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకోవాలి. దళారులను ఆశ్రయించొద్దు. దళారులను ఆశ్రయించి డబ్బులు వృథా చేసుకుంటే వారిదే బాధ్యత. ఆన్‌లైన్ ద్వారా డ్రైవింగ్ లైసెన్సును దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందనేది అందరూ గుర్తించాలి. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లా నుంచి రూ.21 కోట్ల ఆదాయం గడించాలనే లక్ష్యం రవాణా శాఖకు విధించారు. ఏప్రిల్ నుంచి జూల్ 31 వరకు రూ. 9.12 కోట్ల ఆదాయం సమకూరింది. మన్నెగూడ, బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణ పనులు పూర్తయిన తరువాత ఈ రోడ్డుపై వేగం నియంత్రణ కోసం స్పీడ్ లేజర్ గన్స్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇప్పటికే జిల్లాకు 4 స్పీడ్ లేజర్ గన్స్ మంజూరయ్యాయి. అదే విధంగా 5 డ్రంక్ అండ్ డ్రైవ్ పరికరాలు మంజూరు చేశారు. మోతాదుకు మించి అధిక లోడుతో వెళ్లే వాహనాలను గుర్తించేందుకు మీర్జాగూడ సమీపంలో ఎకరా స్థలంలో రూ.36 లక్షలతో 100 టన్నుల వే బ్రిడ్జి ఏర్పాటు చేసే విధంగా చర్యలు కొనసాగుతున్నాయి. దీంతో ప్రమాదాలను నివారించే ఆస్కారం ఉంది. ప్రస్తుతం జిల్లాలో సిబ్బంది కొరత ఉంది. రాబోయే రోజుల్లో బీజాపూర్ జాతీయ రహదారిపై చెక్‌పోస్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. ఇదిలాఉంటే, ప్రతి ఒక్కరికి లైసెన్సులు అందించేందుకు ముందుగా తాండూరులో లెర్నింగ్ లైసెన్స్ మేళాను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ఈ విషయమై ఇప్పటికే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డితో చర్చించడం జరిగింది. ఆ తరువాత జిల్లాలో వివిధ ప్రాంతాల్లో లైసెన్స్ మేళా నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నాం.

పశుగ్రాసంలో రారాజు దశరథ గడ్డి

- బహువార్షిక చెట్టుజాతి పశుగ్రాసం
- ఐదేళ్లపాటు పచ్చిమేతనిచ్చే రకం
- దాణాఖర్చును తగ్గిస్తూ పోషక విలువలున్న గ్రాసం
- పాడిపశువులు, కుందేళ్లు, జీవాలకు అనుకూలం

వ్యవసాయం



షాద్‌నగర్: వ్యవసాయ అనుబంధంగా చేపట్టిన పాడిపశువుల పోషణకు దశరథ గడ్డి (హెడ్జ్‌లూసర్న్) రారాజుగా నిలుస్తున్నది. పచ్చిమేతలో ఏకవార్షిక, బహువార్షిక రకాలు ఎన్ని వచ్చినా... మంచి పోషక పదార్థాలున్న దశరథగడ్డికి ఆదరణ పెరుగుతున్నది. తెలుగు రాష్ట్రాల్లో విస్తరిస్తున్న దశరథగడ్డి పాడిపశువుల పోషణ, కుందేళ్ళ, మేకలు, గొర్రెల పెంపకానికి మంచి గ్రాసంగా పేరు పొందుతున్నది. చెట్టు జాతికి చెందిన బహువార్షిక దశరథ గడ్డిని ఒక్కసారి సాగుచేస్తే ఐదేళ్లపాటు పశుగ్రాసాన్ని ఇస్తుంది.

వెంటాడుతున్న పశుగ్రాసం కొరత

వర్షాభావ పరిస్థితుల్లో వెంటాడుతున్న వ్యవసాయ రంగంపై ఆధారపడి నష్టాలను చవిచూస్తున్న రైతన్నలు ప్రత్యామ్నాయ ఉపాధి కోసం వ్యవసాయ అనుబంధ ఉపాధిపై దృష్టిపెడుతున్నారు. పాడిపశువుల పోషణ, కుందేళ్లు, గొర్రెలు, మేకల పెంపకంపై మక్కువ చూపుతున్నారు. పాడిపశువుల పోషణలో పచ్చిమేత లభించక, దాణాఖర్చులు పెరిగి నష్టపోతున్నారు. వేసవి వచ్చిందంటే పశుగ్రాసం లభించక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పచ్చిమేత లభించక ఎండుగడ్డి, దాణా పైననే ఆధారపడి పశు పోషణను కొనసాగిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దాణా ఖర్చులను తగ్గించుకొని అధిక పాల ఉత్పత్తిని సాధించడానికి దశరథగడ్డి సాగు పాడి పరిశ్రమకు అనుకూలంగా మారుతున్నది.



సాగు విధానం

ఎర్ర, చెక్క, నల్లరేగడి పొలాల్లో సైతం దశరథ గడ్డిని సాగుచేసుకోవచ్చు. వర్షాధారంగానే కాకుండా ఆరుతడి కింద సాగుచేసుకోవచ్చు. వర్షాధారంగా జూన్ నుంచి అక్టోబర్ వరకు, ఆరుతడిగా ఏడాది పొడవునా సాగు చేసుకోవచ్చు. కావాల్సినంత సేంద్రియ ఎరువును చల్లుకుని 50 సెంటీమీటర్ల ఎడమలో నాగటి సాళ్లు దున్ని, రెండు సెంటిమీటర్ల లోతు మించకుండా విత్తనాలను వేసుకోవాలి. ఎకరానికి నల్లరేగడి భూముల్లో ఎనిమిది కిలోల విత్తనం, చెల్క, ఎర్ర నెలల్లో 10 కిలోల విత్తనం అవసరమవుతుంది.

ఏడాది పొడవునా పశుగ్రాసం

బహువార్షిక రకానికి చెందిన హెడ్జ్‌లూసర్న్‌ను ఒక్కసారి సాగుచేస్తే ఐదేళ్లపాటు పశుగ్రాసాన్ని పొందవచ్చు. విత్తనం మొలకెత్తిన 90 రోజుల్లో మొదటి కోత వస్తుంది. ఆ తరువాత ప్రతి 40 రోజులకో కోతను తీసుకోవచ్చు. తగిన యాజమాన్య పద్ధతులను పాటిస్తే ఏటా ఎకరం సాగులో 50 నుంచి 60 టన్నుల పశుగ్రాసాన్ని పొందవచ్చు. పప్పు జాతికి చెందిన దశరథ గడ్డిని లేతగా ఉన్నప్పుడే కోసి, చాపుకట్టర్‌తో కత్తరించి వేస్తే పశువులు ఎంతో ఇష్టంగా తింటాయి. 20 శాతం మాంసకృత్తులు, 20 శాతం పీచు పదార్థాలున్న దశరథ గడ్డితో పాల ఉత్పత్తి పెరుగుతుంది. పాడిపశువులకు 75 శాతం ధాన్యం జాతి గడ్డిని, 25 శాతం దశరథ గడ్డిని ఇస్తూ రైతులు దాణా ఖర్చులను తగ్గించుకోవచ్చు. కుందేళ్ల, మేకలు, గొర్రెలకు కూడా దశరథ గడ్డిని వేసుకుని లాభాలు పొందవచ్చు.

దశరథ గడ్డి విస్తరణకు కృషి

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీలోని బీవీరావు నగర్‌కు చెందిన నాదేళ్ల బ్రహ్మయ్య దశరథ గడ్డి విస్తరణకు కృషి చేస్తున్నారు. ఐదేళ్ల క్రితం కుందేళ్ల పోషణ కోసం సాగుచేసిన దశరథ గడ్డి పాడి పశువుల పోషణకు ఎంతో అనుకూలంగా ఉందని గ్రహించి రైతుల్లో చైతన్యం తీసుకువస్తున్నారు. స్వయంగా దశరథ గడ్డి విత్తన ఉత్పత్తిని చేపట్టి తెలుగు రాష్ట్రాల్లో పాడి రైతులకు విక్రయిస్తున్నారు. కిలో 800 రూపాయలకు విక్రయిస్తూ మంచి పోషక విలువలున్న పశుగ్రాస ఉత్పత్తికి దోహదపడుతున్నారు. తన వద్దకు వచ్చిన రైతులకు విత్తనాలు విక్రయించడమే కాకుండా సాగు విధానాన్ని, వినియోగాన్ని వివరిస్తూ చైతన్యపరుస్తున్నారు. నాదేళ్ల బ్రహ్మయ్య చేస్తున్న కృషిని పశుసంవర్ధకశాఖ అధికారులు సైతం ప్రోత్సహిస్తున్నారు.

రైతుల్లో చైతన్యం తెస్తున్నా..



పాడిపశువుల పోషణ, కుందేళ్లు, గొర్రెలు, మేకల పెంపకానికి అనుకూలమైన దశరథ గడ్డి సాగు కోసం రైతుల్లో చైతన్యం తీసుకువస్తున్నా. మొదటగా కుందేళ్ల పోషణ కోసం సాగుచేసిన బహు వార్షిక పప్పుజాతి దశరథగడ్డి పాడిపశువుల పోషణ, మేకల, గొర్రెల పెంపకానికి ఎంతో లాభదాయకమని గ్రహించాను. స్వయంగా విత్తన ఉత్పత్తిని చేపట్టి తోటి రైతులకు సరఫరా చేస్తున్నాను. మంచి పోషక విలువలున్న హెడ్జ్‌లూసర్న్ సాగుతో పాడిపశువుల పోషణ లాభదాయకంగా ఉంటుంది. విత్తనాలు, సలహాలు కావాల్సిన రైతులు 9666333850 నెంబర్‌కు కాల్ చేయండి.

-నాదేళ్ల బ్రహ్మయ్య, రైతు బీవీరావునగర్

పాడి రైతుకు లాభదాయకం



పాడి పశువులను పోషిస్తున్న రైతులు దశరథగడ్డిని సాగుచేసుకుంటే ఎంతో లాభదాయకంగా ఉంటుంది. సాగునీరు అందిస్తే ఏడాది పొడవునా పచ్చిమేతను ఇచ్చే దశరథగడ్డిలో ప్రోటీన్లు అధికంగా ఉండడం వల్ల పాల ఉత్పత్తి పెరుగుతుంది. వర్షాభావ పరిస్థితులను సైతం తట్టుకుని పెరిగే బహువార్షిక దశరథగడ్డిని సాగుచేసుకుంటే దాణా ఖర్చు తగ్గుతుంది. పాడిపశువులను పోషిస్తున్న రైతులు దశరథగడ్డిని సాగుచేసుకోవాలి.

-డాక్టర్ అశోక్,
ఏడీ, పశుసంవర్ధకశాఖ,
షాద్‌నగర్

400 సంవత్సరాల నాటి హనుమాన్ ఆలయం

శామీర్‌పేట రూరల్: భక్తుల కోర్కెలను తీర్చుతు కొంగుబంగారంగా విరాజిల్లుతున్న హనుమాన్ ఆలయం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం దేవరయాంజాల్ గ్రామంలో వెలిసియున్నది. ఈ ఆలయం సుమారుగా 400 సంవత్సరాల పురాతనమైనదిగా ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయంలో పెండ్లి కాని యువతులు మండల దీక్షలు చేస్తే తప్పకుండా కల్యాణం జరుగుతుందని గ్రామస్థుల నమ్మకం. ప్రతి శనివారం గ్రామంలోని భక్తులే కాకుండా చుట్టుప్రక్కల గ్రామాల నుంచి దాదాపుగా 1000 మంది వరకు ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకుంటారు. ఆలయంలోని హనుమంతుడిని గ్రామ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్, దాతల సహకారంతో వెండి కవచంతో రూపుదిద్దారు. విగ్రహ ప్రతిమ చూడముచ్చటగా భక్తులకు కనువిందు చేస్తుంది. ఇంకా ఈ ఆలయ గోపురాలను, ప్రహరీలను దాతల సహాయంతో నూతనంగా నిర్మిస్తున్నారు. ఆలయంలో 25 అడుగుల భారీ హనుమాన్ విగ్రహం ప్రతిష్ఠించుటకు త్వరలోనే భూమి పూజ చేస్తామని గ్రామ సర్పంచ్ వివరించారు.



ఆలయంలో కొలువైన హనుమంతుడు

జీవోలు సాధించే సంఘం పీఆర్‌టీయూ ఒక్కటే

- సంఘం మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు

ఉద్యోగపర్వం

మేడ్చల్ : జీవోలు సాధించే సంఘం పీఆర్‌టీయూ ఒక్కటే. పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద సంఘం. దాదాపు 90 శాతం మెంబర్‌షిప్ ఉన్న సంఘం పీఆర్‌టీయూ. సర్వీస్ రూల్స్, మహిళలకు 90 రోజుల చైల్డ్ కేర్ సెలవులు, పీఆర్‌సీ బకాయిలు తదితర సమస్యలపై పోరాడింది పీఆర్‌టీయూ. ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక సమస్యలపై పీఆర్‌టీయూ పోరాటాలు చేసింది. దాదాపు 20 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రూల్స్‌ను సాధించాం. దానికి అనుగుణంగా ఎంఈవో, డిప్యూటీ డీఈవో, జూనియర్ లెక్చరర్ పోస్టులు నింపేందుకు పీఆర్‌టీయూ సంఘం ప్రయత్నిస్తుంది. అంతేకాకుండా హెల్త్ కార్డులు ఇప్పించేందుకు కృషి చేస్తుంది.



రైతులకు న్యాయం చేయాలని వినతి



కలెక్టరేట్ ఎదుట రైతులతో మల్లేష్

యాచారం: మండలంలో ఓంకారేశ్వరాలయ భూములను సాగు చేసుకుంటున్న రైతుల పేర్లను కాస్తుకాలంలో రాసే విధంగా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు క్యామ మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం నజ్దిక్‌సింగారం, కుర్మిద్ద, తాడిపర్తి గ్రామాల రైతులు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రమందజేశారు. నందివనపర్తిలోని ఓంకారేశ్వరాలయ భూములను నందివనపర్తి, కుర్మిద్ద, తాడిపర్తి, నానక్‌నగర్, గ్రామాలలోని సుమారు రెండొందల కుటుంబాలు దేవాలయ భూములపై ఆధారపడి బతుకుతున్నామన్నారు. ఈ భూములను సాగు చేస్తున్నట్లు 2016 వరకు కాస్తుకాలంలో రెవెన్యూ అధికారులు రాసి నేడు ఏకంగా దేవాలయ భూములని ఎలా రాస్తున్నారని, ఇందుకు కారకులెవ్వరని ఆయన ప్రశ్నించారు. ఈ భూములు మొదట 1950లో కొండూరు రాఘవులు, వెంకయ్యలు పట్టాదారులుగా ఉన్నట్లు చెప్పారు. వందేళ్లుగా ఈ భూములను సాగు చేసుకొని బతుకుతున్నట్లు చెప్పారు. కేవలం రాజకీయ నాయకుల స్వార్థం కోసం రైతుల పేర్లను కాస్తుకాలంలో రాయకుండ దేవాలయ భూములని ఎలా రాస్తున్నారని ప్రశ్నించారు. రెవెన్యూ అధికారుల నిర్వాహకం కారణంగా భూములను నమ్ముకున్న వందలాది పేద రైతులు వీధిన పడతారని ఆయన ఆందోళన చెందారు. రైతులకు అన్యాయం చేస్తే ఊరుకునేదిలేదని తేల్చి చెప్పారు. ఈ భూములు తప్ప వేరే భూములు కూడా లేకపోవడంతో ఈ భూములన్న రైతులకు అన్యాయం చేస్తే వారంతా వీధిన పడతారని ఆయన ఆవేదన చెందారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు దార నర్సింహ, మంఖాల దాసు, యాదయ్య, వెంకటేష్‌యాదవ్ తదితరులున్నారు.

ప్రారంభోత్సవానికి ముస్తాబైన తహసీల్దార్ కార్యాలయం



ప్రారంభోత్సవానికి ముస్తాబైన తలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయం

ఆమనగల్లు: తలకొండపల్లి తహసీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. ఈనెలాఖరు వరకు భవన ప్రారంభానికి అధికారులు సన్నహాలు చేస్తున్నారు. తలకొండపల్లిలో రెండు దశాబ్దాల క్రితం మండల పరిషత్ భవన సముదాయం నిర్మించారు. అందులోనే మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాలు కొనసాగేది. కాగా కొద్ది రోజులకే ఆ భవనాన్ని మావోయిస్టులు పేల్చి వేశారు. దీంతో తహసీల్దార్ కార్యాలయాన్ని అద్దె భవనంలో కొనసాగించారు. ఆ తర్వాత అప్పటి ఎంపీపీ సి.ఎల్.శ్రీనివాస్‌యాదవ్ చొరవ తీసుకొని మావోయిస్టులు పేల్చివేసిన భవనాన్ని మరమత్తులు చేసి తహసీల్దార్ కార్యాలయాన్ని అందులోకి మార్చారు. కాగా సొంత భవనం లేని తహసీల్దార్ కార్యాలయానికి నూతన భవనం నిర్మించాలని రెండు దశాబ్దాలుగా ప్రజాప్రతినిధులు, ప్రజలు కోరుతున్నారు. మూడేళ్ల క్రితం ప్రభుత్వం తహసీల్దార్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి సీసీఎల్‌ఏ ద్వారా రూ.60 లక్షలు మంజూరు చేసింది. మండల కేంద్రానికి చెందిన దోమ రాంరెడ్డి, మిట్టపల్లి సునందఅంజయ్యలు భవన నిర్మాణానికి 20 గుంటల భూమిని ఉచితంగా ఇచ్చారు. దీంతో నిర్మాణం చేపట్టినప్పటికి నిధులు చాలక కొంత కాలం పనులు నిలిచిపోయాయి. దీంతో తహసీల్దార్ ఆర్.పి.జ్యోతి, స్థానిక ఎంపీపీ లక్ష్మీదేవి, జడ్పీటీసీ నర్సింహ్మలు చొరవ తీసుకొని భవన పనులకు అవసరమైన నిధుల మంజూరుకు కలెక్టర్‌ను అభ్యర్థించారు. దీంతో కలెక్టర్ రూ.17.40 లక్షలు మంజూరు చేయడంతో పనులు పూర్తయ్యాయి. కాగా భవనానికి ప్రహరి నిర్మాణం చేపట్టలేదు. నూతన భవనంలోకి కార్యాలయాన్ని మార్చడానికి ఏర్పాట్లుచేస్తున్నారు.

భవన ప్రారంభానికి ఏర్పాట్లు..



నూతన తహసీల్దార్ కార్యాలయ భవన ప్రారంభానికి కలెక్టర్‌కు నివేదించాం. వీలైనంత త్వరగా కార్యాలయాన్ని కొత్త భవనంలోకి మారుస్తాం. ప్రహరి నిర్మాణానికి రూ.6 లక్షలతో అంచనాలు రూపొందించి నిధుల మంజూరుకు కలెక్టర్, ప్రజాప్రతినిధులకు తెలుపగా వారు సానుకూలంగా స్పందించారు.

- ఆర్.పి.జ్యోతి, తహసీల్దార్, తలకొండపల్లి

జాడలేని కొత్త రేషన్‌కార్డులు

(ఆంధ్రజ్యోతి,రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)

ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు దాటింది. అయినా కొత్త రేషన్‌కార్డుల పంపిణీ ప్రజలకు కలగానే మారింది. అదిగో ఇదిగో అంటూ ఊరిస్తున్నారే తప్పా ఆహార భద్రత కార్డులు మాత్రం ఇంత వరకు లబ్దిదారుల చేతికి అందలేదు. చేతిలో కార్డు లేకపోవడంతో రేషన్ తీసుకునేందుకు వెళ్లిన ప్రతిసారి ఆన్‌లైన్‌లో స్టేటస్ పత్రం తీసుకుని రేషన్ తీసుకోవాల్సి వస్తోంది. ఇందులో ఏదైనా సాంకేతిక సమస్యలు వస్తే మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కొత్తగా ఆహార భద్రత కార్డులు జారీ చేస్తామని ప్రభుత్వం మూడేళ్లుగా చెబుతున్నా ఆచరణలో కార్యరూపం దాల్చలేదు. జిల్లాల పునర్విభజనతో ఈ ప్రక్రియ మరింత వెనక్కి వెళ్లింది. జిల్లాలో 5,18,215 రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో 4,82,740 ఆహార భద్రతకార్డులు, 35430 అంత్యోదయ ఆహార భద్రత కార్డులు, 45 అన్నపూర్ణ ఆహార భద్రతాకార్డులు ఉన్నాయి. 2014లో వీరందరికీ ఆహార భద్రతకార్డులు జారీ చేయాలని నిర్ణయించారు. వాస్తవానికి గత ఏడాది ఆగస్టులోనే కొత్త ఆహార భద్రతకార్డులు జారీ చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఇవి కేవలం నిత్యావసర సరుకుల సరఫరాకు ఉపయోగపడే విధంగానే రూపకల్పన చేశారు. కార్డుల్లో కుటుంబసభ్యుల చిత్రాలు రంగుల్లో ముద్రించి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు కొన్ని కార్డుల ప్రింటింగ్ కూడా జరిగిపోయాయి. కాని ఇంతలో జిల్లాల పునర్విభజన అంశం తెరపైకి వచ్చింది. జిల్లాల పునర్విభజనతో పాటు మండలాల విభజన చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో కొత్త ఆహార భద్రత కార్డుల జారీ ప్రక్రియను నిలిపివేసింది. పంపిణీకి సిద్ధమైన కార్డులను కూడా ఎక్కడా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు పంపిణీ చేయవద్దని అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీంతో కార్డుల పంపిణీ ప్రక్రియ అన్ని చోట్ల ఆగిపోయింది. జిల్లాల పునర్విభజనతో పాటు పలు చోట్ల మండలాల పునర్విభజన జరగడంతో కొత్త ఆహార భద్రతకార్డులు ముద్రించి వీటిని పంపిణీ చేస్తామని గత ఏడాది ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఇప్పటి వరకు వీటిపై అతీగతీ లేదు. రేషన్ దుకాణాల ప్రక్షాళనపై ప్రస్తుతం దృష్టిపెట్టడంతో కొత్త రేషన్‌కార్డుల జారీ మరింత ఆలస్యమవుతోంది. రేషన్ దుకాణాల్లో అవినీతి తగ్గించేందుకు ప్రభుత్వం ఈ పాస్ విధానాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి తెచ్చింది. ఇందులో భాగంగా అన్ని ప్రాంతాలకు ఈ పాస్ పరికరాలను సరఫరా చేసింది. ఈపాస్ విధానంలో బయోమెట్రిక్, ఎలక్ట్రానిక్ తూనిక యంత్రాలు ఆధారంగా రేషన్ సరఫరా చేస్తున్నారు. జూలై నుంచి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఈ విధానంలో రేషన్ పంపిణీ ప్రారంభమైంది. అయితే తొలి దశలో వీటికి అనేక సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. ఇదంతా ఆన్‌లైన్‌తో ముడిపడి ఉండడంతో కొన్ని గ్రామీణ ప్రాంతాల్లో సిగ్నల్స్ లేక సాంకేతిక సమస్యలు వస్తున్నాయి. దీంతో కొన్ని చోట్ల రెవెన్యూ సిబ్బంది వేలిముద్రలు తీసుకుని రేషన్ సరఫరా చేస్తున్నారు. గత నెల, ఈనెల కూడా అనేక మండలాల్లో ఇవే సమస్యలతో రేషన్ సరఫరా ఆలస్యమైంది. దీనికి తోడు రేషన్ డీలర్ల సమ్మె కారణంగా రేషన్ సరఫరాలో అవంతరాలు ఏర్పాడ్డాయి. ఈపాస్ విధానంలో వస్తున్న సాంకేతిక సమస్యలతో ఇటు పౌరసరఫరాల సిబ్బంది, అటు రెవెన్యూ సిబ్బందితో పాటు లబ్దిదారులు కూడా నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విధానాన్ని పూర్తిగా గాడిలో పెట్టేందుకు మరికొన్ని నెలల సమయం పట్టే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఇప్పట్లో కార్డుల ముద్రణ జరిగే అవకాశాలు కనిపించడం లేదు. కొత్త ఆహార భద్రతకార్డుల జారీకి మరికొన్ని నెలల సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. లబ్దిదారులు రేషన్ దుకాణాలకు వెళ్లి సరుకులు పొందాలంటే గతంలో ఎంతో ధీమాగా రేషన్ కార్డు తీసుకువెళ్లే వారు. వీటిని తీసుకువెళ్లి సులువుగా రేషన్ తీసుకునే వారు. అయితే వీటిని రద్దు చేసి కొత్త కార్డులు ఇస్తామని చెప్పి కొన్నేళ్లు గడిచినా కూడా లబ్దిదారులకు అవి అందలేదు. కొన్నాళ్లు కూపన్లు జారీ చేసి రేషన్ అందించారు. అపుడు కూడా లబ్దిదారులు నానా ఇబ్బందులు పడ్డారు. ఇపుడు సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో ఆన్‌లైన్‌లో స్టేటస్ రిపోర్టు స్లిప్ తీసి వాటి ద్వారా రేషన్ ఇస్తున్నారు. ఇది గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇబ్బందిగా మారింది.

విద్యుదాఘాతంతో రైతు మృతి

- ట్రాన్స్‌ఫార్మర్ ఆఫ్ చేస్తుండగా ప్రమాదం..
- పెద్ద దిక్కుకోల్పోయిన కుటుంబం..



విద్యుత్ అధికారులకు వివరాలు తెలుపుతున్న నాయకులు

మంచాల: లోభూయిష్టంగా ఉన్న విద్యుత్ వ్యవస్థలో టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందుతున్నా అన్నదాతల చావులు మాత్రం ఆగడంలేదు. మంచాల పోలీస్‌స్టేషన్ పరిధిలోని లోయపల్లిలో మంగళవారం విద్యుదాఘాతంతో గిరిజన రైతు దుర్మరణం చెందాడు. వివరాలిలా ఉన్నాయి. లోయపల్లి గ్రామానికి చెందిన కొర్ర ధర్మానాయక్(46) తన కున్న ఎకరా పొలంలో వరి వేశాడు. బోరు పనిచేయకపోవడంతో సరిచేసేందుకు పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆఫ్ చేసే క్రమంలో ఎర్తింగ్ పాస్‌తో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే కుప్పకూలాడు. గమనించిన రైతులు రక్షించేందుకు ప్రయత్నించగా అప్పటికే ధర్మానాయక్ మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. వ్యవసాయంతో పాటు కూలీనాలీ చేసుకుని బతికే బాధిత కుటుంబం అన్నదాత మృతితో పెద్దదిక్కుకోల్పోయింది.

లోయపల్లిలో విషాదచాయలు..

విద్యుదాఘాతంతో గిరిజన రైతు మృతిచెందడంతో లోయపల్లిలో విషాదచాయలు అలుముకున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదాఘాతానికి గురై ధర్మానాయక్ మృతిచెందిన సమాచారం తెలుసుకున్న గ్రామస్థులు పెద్దసంఖ్యలో ఘటనాస్థలానికి చేరుకున్నారు. కుటుంబం పెద్దదిక్కు కోల్పోయి రోదిస్తున్న బాధితకుటుంబాన్ని చూసి అంతా చలించిపోయారు. మాజీ ఎంపీపీ కె.శ్రీనివాస్‌నాయక్, ఎంపీపీ జయమ్మ, వైస్‌ఎంపీపీ దన్నెబోషయ్య, ఎంపీటీసీ కృష్ణ, సర్పంచ్ నారాయాదయ్య, నేతలు దనుంజయ, ధశరత్‌నాయక్ తదితరులు ఘటనాస్థలాన్ని సందర్శించి విచారం వ్యక్తం చేశారు. అక్కడే రోదిస్తున్న బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. ఆ తర్వాత ఇబ్రహీంపట్నం ట్రాన్స్‌కో ఏడీ శ్యాంసుందర్, ఏఈ శ్రీనివాస్‌లు లోయపల్లికి చేరుకుని ఘటన స్థలిని పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలంటూ విద్యుత్ అధికారులను స్థానిక నేతలు డిమాండ్ చేశారు. దీనిపై ఏడీ శ్యాంసుందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందేట్లు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

విద్యుత్‌శాఖ నిర్లక్ష్యంతోనే రైతు మరణాలు..

విద్యుత్‌శాఖ నిర్లక్ష్యంతోనే అన్నదాతల విద్యుత్ మరణాలు కొనసాగుతున్నాయని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, చీరాల రమేష్, మండల అధ్యక్షుడు కె.రాంరెడ్డి, తెలుగు రైతు జిల్లా నాయకుడు బత్తుల మోహన్‌రెడ్డిలు ఆరోపించారు. లోయపల్లిలో విద్యుదాఘాతంతో మృతిచెందిన ధర్మానాయక్ భౌతికకాయాన్ని సందర్శించి విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతు మృతికి విద్యుత్‌వ్యవస్థ మొత్తం లోపభూయిష్టంగా మారిందని ఆరోపించారు. గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లకు సంబంధించి కనీస రక్షణ చర్యలు లేకుండా పోయాయని దుయ్యబట్టారు. సాంకేతిక సమస్యలు వస్తే పట్టించుకునే నాధుడే లేరని చేసేది లేక అన్నదాతలే మరమ్మత్తుల కోసం ప్రయత్నిస్తూ విద్యుత్ ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్‌శాఖలో క్షేత్రస్థాయి నుంచి అత్యున్నత స్థాయి వరకు అవినీతి విచ్చలవిడిగా తయారైందని దుయ్యబట్టారు. కరెంటు సరిచేయాలన్నా, ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు చేయాలన్నా లంచం ఇవ్వనిదే పనిజరగడం లేదని ఆరోపించారు. విద్యుత్ వ్యవస్థపై ప్రభుత్వ పర్యవేక్షణ, నియంత్రణ లేకుండా పోయాయని అన్నారు. లోయపల్లిలో రైతు మృతికి విద్యుత్‌శాఖ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాధితకుటుంబానికి 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.



మూసిఉన్న ఆంధ్రా బ్యాంక్

బ్యాంకుల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మూతపడిన బ్యాంకులు

మొయినాబాద్: బ్యాంకుల విలీనాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి నిరసనగా బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేయడంతో మంగళవారం బ్యాంకులు మూతపడ్డాయి. మండలంలోని ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంకు, సిండికేట్ బ్యాంక్, కెనరాబ్యాంక్, యూకో బ్యాంక్‌లు పనిచేయలేదు. సిబ్బంది సమ్మె చేస్తున్న విషయం తెలియక ఇక్కడకు వచ్చిన ఖాతాదారులు బ్యాంకులు మూసి ఉండటంతో వెనుతిరిగారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బ్యాంకుల కార్యకలాపాలు నిలిచిపోయాయి.

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలపైనే మొగ్గు

- ఖర్చు తక్కువ, ఆకర్షణ ఎక్కువగా ఉండడంతో రంగు విగ్రహాలనే కోరుతున్న గణేష్ ఉత్సవ సమితి సభ్యులు

చేవెళ్ల రూరల్ : చాలాచోట్ల గణేష్ ఉత్సవ సమితి సభ్యులు విగ్రహ పరిమాణం తగ్గకుండా ఖర్చు మాత్రం తగ్గించుకోవాలని భావిస్తున్నారు. విగ్రహాలు తయారు చేసేవాళ్లు ఆదాయం పెంచుకోవాలని చూస్తున్నారు. కాలుష్యం సంగతి గాలికొదిలేసి ఇరువైపులా ఇలా లెక్కలు కట్టుకుని ముందుకు పోతుండటం వల్ల వినాయకుని విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌కే ఆదరణ లభిస్తోంది.

మట్టి విగ్రహాలపై మొగ్గు చూపేవారిని వేళ్లపై లెక్కించే పరిస్థితి నెలకొంది. వినాయక చవితి దగ్గర పడుతోంది. తాము కోరిన రీతిలో వివిధ ఆకారాల్లో గణేషుడి విగ్రహం ఉండాలని గణేష్ ఉత్సవ సమితి సభ్యులు ముందే ఆర్డర్ ఇచ్చి విగ్రహాలను తయారు చేయిస్తున్నారు. కానీ చాలామంది మట్టి విగ్రహాల జోలికి వెళ్లడం లేదు. బంకమట్టితో విగ్రహాలు తయారు చేయాలంటే చాలా ఓపిక, నైపుణ్యం అవసరం. పెద్ద విగ్రహం తయారు చేయాలంటే కనీసం 10 రోజుల సమయం తీసుకుంటుంది. పండుగకు మూడు నెలల ముందే ప్రారంభించినప్పటికి 10కి మించి తయారు చేయడం కష్టం. అందుకే వీటి ధర కూడా కాస్త ఎక్కువే ఉంటుంది. అంత ధర పెట్టి కొనడానికి ఎక్కువ మంది ఆసక్తి చూపడం లేదు. దీంతో తయారీదారులు కూడా



ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌వైపే మొగ్గు చూపుతున్నారు. కృత్రిమ రంగులు కాబట్టి చూడగానే బాగా ఆకర్షిస్తాయి. చేవెళ్ల నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి పట్టణంలోనూ ఈ పద్ధతిలోనే విగ్రహాలను తయారు చేస్తున్నారు. ఇప్పటికే పెద్ద విగ్రహాలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి. కాలుష్యం సంగతి పక్కన బెట్టి కాస్త కాసులు తక్కువగా ఉన్న విగ్రహాన్నే చూపండని ప్రజలు కోరుతుంటే తాము మాత్రం ఏం చేయగలమని విగ్రహాల తయారీదారులు చెబుతున్నారు.

కాలుష్యం సంగతి దేవుడికెరుక....

గణేశ్ విగ్రహాల విషయంలో కృత్రిమ రసాయనాలు, రంగుల వల్ల కలిగే అనర్థాల గురించి పట్టించుకోకుండా ఆకర్షణకే ప్రాధాన్యత ఇవ్వడం పర్యావరణ ప్రేమికుల్లో ఆందోళనను కలిగిస్తోంది. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేస్తే నీరంతా రసాయనాలతో కలుషితమవుతుంది. ఎన్నో జలచరాలు చనిపోతాయని, ఆ నీటిలో మునిగితే చర్మ, నాడీ సంబంధమైన వ్యాధులు వస్తాయని వైద్యులు సూచిస్తున్నారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలతో ఎలాంటి ఇబ్బందీ ఉండదు. ఈ విషయం బాగా తెలిసిన వ్యక్తులు కూడా కృత్రిమానికే జై కొడుతూ నీటి కాలుష్యానికి కారకులవుతుండటం బాధాకరమని, సహజత్వం ఉండే మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించి కాలుష్యాన్ని నివారిద్దామని పర్యావరణ మిత్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మట్టి విగ్రహాలే ప్రతిష్ఠించాలి



రసాయనాలు, రంగుల వల్ల కలిగే అనర్థాలు ఎక్కువ. రసాయన విగ్రహాల కంటే మట్టి విగ్రహాలు నెలకొల్పితే కాలుష్య సమస్య తగ్గుతుంది. రసాయనాలతో నీరు కలుషితమవ్వడంతో పాటు జలచరాలు చనిపోయే ప్రమాదం ఉంది. సహజత్వం ఉండే మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించి కాలుష్యాన్ని నివారించేందుకు ప్రజలు ముందుకు రావాల్సిన అవసరం ఉంది. మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలి.

-రామకృష్ణారావు, పర్యావరణ అవార్డు గ్రహీత



సమావేశంలో మాట్లాడుతున్న భూపాల్

కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వాలు

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు భూపాల్

చేవెళ్ల రూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం గురించి పట్టించుకోవడం లేదని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు భూపాల్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో కార్మికుల సంక్షేమంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించకపోవడంతో రైతులు పండించిన పంటలను తగులబెడుతున్నారని చెప్పారు. కార్మికులకు కనీస వసతులు కల్పించకపోవడంతో ఆకలితో కార్మికులు అలమటిస్తున్నారని వాపోయారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైయ్యాయని మండిపడ్డారు. ప్రభుత్వాల మెడలు వంచేందుకుగాను ప్రజలు, రైతులు, కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడిందని చెప్పారు. ఈ సమావేశంలో సీఐటీయూ డివిజన్ కార్యదర్శులు అశోక్, టీ.జంగయ్య, నాయకులు పాల్గొన్నారు.

'వయ్యారిభామ'ను నివారించాలి'

మొయినాబాద్: పంటపొలాల్లో వయ్యారి భామ (పార్థీనీయం) ఉంటే పంటలో 40 శాతం దిగుబడి తగ్గుతుందని కలుపు మొక్కల పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సుధారాణి తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలో పంటల్లో పార్థీనియం నివారణ వారోత్సవాల్లో భాగంగా మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కలుపు నివారణపై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పంటపొలాల్లోంచి వయ్యారి భామ గడ్డిని తొలగించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ ప్రవీణ్, మండల వ్యవసాయ అధికారి రాగమ్మ, ఎంపీటీసీ శోభ, గ్రామ రైతులు ఉన్నారు.

'జీవ వైవిధ్యాన్ని కాపాడాలి'

మొయినాబాద్: జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని జీవవైవిధ్య మండలి జిల్లా కోఆర్డినేటర్ శ్యాంమనోహర్ అన్నారు. మంగళవారం మొయినాబాద్‌లో జీవ వైవిధ్య కమిటీ ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ అడవులు అంతరించి పోవడం మూలంగా జీవరాసుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు.

జీవ వైవిధ్య యాజమాన్య కమిటీ

జీవవైవిధ్య యాజమాన్య కమిటీని ఎంపిక చేశారు. కమిటీ చైర్‌పర్సన్‌గా గ్రామ సర్పంచ్ జీనత్‌బేగం ఎంపికయ్యారు. సభ్యులుగా సుదర్శన్, బీసాషా, శ్రీనివాస్, సంజయ్‌కుమార్, కృష్ణ, స్వప్న ఎంపికయ్యారు. కార్యక్రమంలో నాయకులు రహాఫ్, గ్రామస్థులు యువకులు ఉన్నారు.

'సెప్టెంబర్ 1న విద్రోహదినంగా పాటించాలి'

మొయినాబాద్: సెప్టెంబర్ 1న విద్రోహదినంగా పేర్కొంటూ నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపాలని, ధర్నాలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ పోరాట కమిటీ పిలుపునిచ్చింది. ఇందుకు సంబంధించి ఉపాధ్యాయ పోరాట సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం వాల్ పోస్టర్ విడుదల చేశారు.

ఓబీసీ మోర్చా అధ్యక్షుడి ఎంపిక



ఓబీసీ మోర్చా అధ్యక్షుడికి నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

శంకర్‌పల్లి: మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడుగా బుల్కాపురం గ్రామానికి చెందిన పంతం మల్లేశం ఎంపికయ్యారు. శంకర్‌పల్లి అతిథి గృహంలో చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రభాకర్‌రెడ్డి, కిసాన్‌మోర్చా అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి మండల బీజేపీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి సమక్షంలో మంగళవారం ఎంపిక జరిగింది. ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా రాంసింగ్ ఎంపికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలు తీర్చుతానని అన్నారు. తనపై నమ్మకముంచి అధ్యక్ష పదవికి ఎంపిక చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్వర్తి ఎంపీటీసీ రాములు గౌడ్, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు రాజేష్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు జైరాంరెడ్డి, అశోక్, మండల యువమోర్చా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, యువమోర్చా ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కూరగాయల జోన్ ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలి

- జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి



పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

షాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం జిల్లాను కూరగాయల జోన్‌గా ప్రకటించి చర్యలు తీసుకోవడం లేదని జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. సీఎం కేసీఆర్ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడం లేదని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ప్రగతి భవన్ వదిలి పెట్టి ప్రజల్లోకి వచ్చి పాలన చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28న తుక్కుగూడలో రైతు పంచాయతీ అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులందరూ కదలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విద్యాపీఠంలో దరఖాస్తుల స్వీకరణ

శంకర్‌పల్లి: తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠంలో చేరేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు శంకర్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలుర) ప్రధానోపాధ్యాయుడు నర్సింహులు తెలిపారు. శంకర్‌పల్లిలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ సార్వత్రిక (ఓపెన్ స్కూల్) 10వ తరగతి, ఇంటర్మీడియెట్‌లో చేరేందుకు ఆఖరు తేదీ సెప్టెంబర్ 4 అని తెలిపారు. 10వ తరగతిలో చేరేందుకు 2017 ఆగస్టు 31 నాటికి 14 సంవత్సరాలు నిండి ఉండాలని అన్నారు. ఇంటర్మీడియెట్‌కు 15 సంవత్సరాలు ఉండాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇతర వివరాలకు 9848267697, 7013453162 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

షాబాద్ : మండల పరిధిలోని ముద్దెంగుడెం గ్రామంలో వాసవీ క్లబ్, వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రాథమిక పాఠశాల, శిశుమందిర్ విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవీ క్లబ్ జిల్లా అధ్యక్షుడు వంకమామిడి రాజేందర్‌గుప్త మాట్లాడుతూ..విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. చిన్నప్పటి నుంచి కష్టపడి చదవడం అలవర్చుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు నర్సింహులుగుప్త, జోన్ చైర్మన్ పాపిశెట్టి సాయిరాం ప్రసాద్, సభ్యులు దండు క్రిష్ణ, వెంకటరమణ, దండు ధనలక్ష్మి, మంజుల, రాంచెంద్రయ్య, బుచ్చమ్మ, లక్ష్మి, సుబ్బలక్ష్మి, ప్రసన్న, సువర్ణ, సుగుణ, గడ్డం శకుంతల తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వాసవీ క్లబ్ అధ్యక్షుడు

'నిరుపేదలకు భూ పంపిణీ చేయాలి'

మాడ్గుల: ఇర్విన్ గ్రామంలోని 283 , 271 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూమిని అట్టి భూమిని సర్వే చేసి భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలని ప్రజా సంఘాల సమన్వయ కమిటీ మండల కన్వీనర్ లక్ష్మణ్ కోరారు. అధికారులు స్పందించి భూమి లేని నిరుపేదలను గుర్తించి భూ పంపిణీ చేయాలన్నారు.

ట్రాక్టర్ బోల్తా పడి ఒకరికి గాయాలు

కడ్తాల్: ట్రాక్టర్ ఇంజన్ బోల్తాపడి డ్రైవర్‌కు తీవ్రంగా గాయాలయ్యాయి. మంగళవారం న్యామతాపూర్ గ్రామానికి చెందిన ఉడుతల మహేశ్ ట్రాక్టర్‌తో పొలం దున్ని గ్రామంలోకి వస్తుండగా బాపన్‌చెరువు కట్టపై అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో డ్రైవర్ మహేశ్‌కు తీవ్రంగా గాయాలయ్యాయి.

వర్షాకాలంలోనూ.. తాగునీటి బాధలు


ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజనులు

ఆమనగల్లు : ఆమనగల్లు గ్రామ పంచాయితీ పరిధిలోని సాకిబండ తండాలో తాగునీటి ఇబ్బందులతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెలల కాలంగా దాహార్తి బాధలు పడుతున్న ఎవరుపట్టించుకోవడం లేదని తండా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలోను తమకు తాగునీటి ఇక్కట్లు తప్పడం లేదని వాపోతున్నారు.

- సాకిబండ తండాలో తీవ్రమైన తాగునీటి సమస్య
- ఎవరు పట్టించుకోవడం లేదని తండావాసుల ఆవేదన

సాకిబండ తండాలో సుమారు 200 కుటుంబాలు , 850 జనాభా ఉంటుంది. కాగా తాగునీటికి 7 బోర్లు ఉన్న మూడు బోర్లు భూగర్భ జలాలు అడుగంటి ఎండిపోయాయి. రెండు బోర్లు పాడైన నెలల తరబడి మరమత్తు చేయడం లేదు. ప్రస్తుతం రెండు సింగిల్ పేజ్ బోరు మాత్రమే పనిచేస్తుంది. అందులోను నీరు అంతంతమాత్రంగానే ఉండడంతో ప్రజలకు తాగునీటి బాదలు తీవ్రమయ్యాయి. కొందరు విదిలేక వ్యవసాయ బోర్లనుంచి నీరు తెచ్చుకుంటున్నారు. మరికొందరు తండాలోని ఓ రైతు సొంత బోరు నుంచి ప్రతి నిత్యం బ్రతిమిలాడి నీరు తెచ్చుకొని కాలం వెల్లదీస్తున్నారు. నీటి ఇబ్బందులు తీర్చాలని గ్రామ పంచాయితీ ఎదుట ధర్నా చేసిన , సర్పంచ్ దృష్టికి తీసుకుపోయిన స్పందన లేదని తండా వాసులు వాపోతున్నారు. వారం రోజుల్లో నీటి సమస్య తీర్చకపోతే గ్రామ పంచాయితీ ఎదుట ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతామని తండా వాసులు హెచ్చరించారు.


పాడైన బోరు మోటార్

బస్సు సౌకర్యం కల్పించాలని మంత్రికి వినతి



పాతకోటతండా, ఆర్లకుంట తండా, బాలాజీనగర్, యెడవల్లి, చెన్నారం మీదుగా కడ్తాలకు బస్సు సౌకర్యం కల్పించాలని తలకొండపల్లి జడ్పీటీసీ సభ్యుడు నర్సింహ రవాణ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డిని కోరారు. హైదరాబాద్‌లో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. బస్సు సౌకర్యం కల్పనకు రూట్ సర్వే చేయించి బస్సు నడిపిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు నర్సింహ తెలిపారు. -(తలకొండపల్లి)

సాలార్‌పూర్‌లో ఆధ్యాత్మిక శోభ


పూజలు చేస్తున్న భక్తులు

కడ్తాల్ : సాలార్‌పూర్ తండాలో జగదాంబ దేవి, సేవలాల్ మహరాజ్ ఆలయాలలో మంగళవారం గిరిజనుల ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఈనెల 4న జగదాంబ దేవి, శ్రీ సేవలాల్ దీక్ష మాల సందర్భంగా గిరిజనుల గురువు బోజు మహరాజ్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, యువతులు బోనం కుండలతో అమ్మవారికి కలశ పూజలు చేశారు. తండా నాయకులు పంతూనాయక్, దశ్రు, జగన్, పకీర, కిషన్, గోపాల్, సూర్య, రాజు, పూజారులు జెమ్లా, కీమ ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

కడ్తాల్ : మక్తమాదారం గ్రామ పంచాయితీ రేక్య తండాలో నూతనంగా నిర్మించే సేవలాల్ మహరాజ్,జగదాంబ మాత దేవాలయానికి మంగళవారం భూమి పూజ చేశారు. ఆమనగల్లు సింగిల్ విండో ఛైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ పనులను ప్రారంభించారు. గిరిజనుల గురువు బోజు మహరాజ్ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి జోగు వీరయ్య, మాజీ సర్పంచ్ లచ్చిరాం నాయక్, నాయకులు హరిచంద్ నాయక్, గోపాల్‌నాయక్, శ్రీను నాయక్ , రాములు నాయక్, రాజు నాయక్,బీక్యానాయక్, పుల్యనాయక్, గోప్య పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



అవుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు హైద్రాబాద్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నోట్‌పుస్తకాలను సమకూర్చారు. మంగవారం సర్పంచ్ నారాయణగౌడ్, ఎంపిటిసి లాలయ్య గౌడ్‌లు పంపిణీ చేశారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి, ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాల కల్పనకు దాతలు, సంస్థలు, పూర్వ విద్యార్థులు ముందుకురావాలని కోరారు. హెచ్‌ఎం అకిబుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. - (మాడ్గుల)

రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ


కండువా కప్పుతున్న జడ్పీటీసీ హరిప్రసాద్

మాడ్గుల : దేశంలో బీజేపీ బలీయమైన శక్తిగా ఎదిగిందని అన్నారు. టీఆర్ఎస్ సర్కార్ అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందని, కాంగ్రెస్ ప్రజా విశ్వాసం కోల్పోయిందని ఈ నేపథ్యంలో రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదిగిందని ఆమనగల్లు జడ్పీటీసీ సభ్యుడు హరిప్రసాద్ పేర్కొన్నారు. ఆర్కపల్లిలో మంగళవారం టీఆర్ఎస్‌కి చెందిన వార్డు సభ్యురాలు సింధు, మరో వంద మంది వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. నాయకులు నర్సింహ, శ్రీను, రాజశేఖర్‌రెడ్డి, కమలేశ్, రవి నాయక్, రాంకిషన్, మధు, బిక్కు, శంకర్, వెంకటయ్య, నిరంజన్, రమేశ్ పాల్గొన్నారు.

వాటర్‌షెడ్ పనులపై అవగాహన

కడ్తాల్ : రావిచేడ్ గ్రామంలో వాటర్ షెడ్ పనులపై మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యాలయం ముందు గ్రామం మ్యాప్ వేసి పనులు చేపట్టే విదానాన్ని రైతులకు సూచించారు. సర్పంచ్ లక్ష్మీ కస్ననాయక్, వాటర్ షెడ్ టెక్నికల్ అసిస్టెంట్ జంగయ్య, బ్రహ్మచారి గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

ఆమనగల్లు : పట్టణంలోని ఇందిరమ్మ ఇళ్లను మంగళవారం ఆర్ఐ భారతి నాయక్ పరిశీలించారు. ఐదేళ్ల క్రితం అనేక మంది పేదలు ఇందిరమ్మ పథకంలో ఇళ్ల నిర్మాణం చేపట్టారు. కొన్ని పూర్తి కాగా మరికొన్ని అసంపూర్తిగా ఉన్నాయి. బిల్లులు రాక ఏళ్ల కాలంగా లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని లబ్దిదారులు ప్రభుతాన్ని అభ్యర్థించారు. దీంతో ఆర్ఐ క్షేత్ర స్థాయిలో ఇళ్లను పరిశీలించారు. ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఆర్ఐ తెలిపారు.

ఉపసర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం ఆమోదించాలి

- కడ్తాల పంచాయతీలో వేడెక్కిన రాజకీయం
- నూతన ఉప సర్పంచ్‌ను ఎన్నుకోవాలంటున్న సభ్యులు


మాట్లాడుతున్న వార్డు సభ్యులు

కడ్తాల్ : కడ్తాల గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, ఉప సర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానాలు పంపామని వెంటనే ఆమోదించాలని కడ్తాల గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు కోరారు. మంగళవారం కడ్తాల పంచాయితీలో విలేకరులతో మాట్లాడుతూ ఉప సర్పంచ్‌గా ఉన్న కల్యాణి ఎన్నడు ఏ సమావేశాలు పెట్టిన రాలేదని అన్నింటికి భర్తనే వస్తున్నారని ఉప సర్పంచ్‌గా నాలుగేళ్లు కావడంతో వార్డు సభ్యులు అవిశ్వాస తీర్మానం పెట్టామని అన్నారు. పటిష్టమైన గ్రామ పంచాయతీ వ్యవస్థను, పంచాయతీ నిబంధనలకు అనుగుణంగా వచ్చిన ఉప సర్పంచ్ హోదాకు భంగం కలుగుతుందని మా వార్డు సభ్యుల విధులకు ఆటంకం కలుగుతుందని వారు అన్నారు. ఉప సర్పంచ్ కళ్యాణిపై అవిశ్వాస తీర్మాణం పెట్టామని అధికారులకు కూడ తీర్మానపత్రాలు పంపామని వారు అన్నారు. వెంటనే ఆమోదించి మరో ఉప సర్పంచ్‌ని ఎన్నిక నిర్వహించాలని వారు కోరారు. విలేకరుల సమావేశంలో మాట్లాడిన వార్డు సభ్యులు కేశవులు, రామకృష్ణ, మంగళపల్లి నర్సింహ, శిరీశ, బుద్దరాం, పద్మ, జహంగీర్‌బాబా, మల్లేశ్‌గౌడ్, రావుల పద్మ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీపై విమర్శలు తగవు : టీఆర్ఎస్


ఆమనగల్లు : బెదిరింపులు, పైరవీలు, కమీషన్లతో

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ

పబ్బం గడుపుకునే మాడ్గుల ఎంపీపీ జైపాల్ నాయక్ తన స్థాయిని మించి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డిని విమర్శించడం తగదని టిఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తల్లోజు రామకృష్ణ, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగంలు అన్నారు. కమీషన్లు దండుకొని పనులమ్ముకునే నాయకుల వెంట తిరిగి అవే బుద్దులు ఒంటబట్టించుకున్న జైపాల్ నాయక్ ఇతరులను కూడా అలాగే అనుకోవడం అవివేకానికి నిదర్శనమన్నారు. ఎమ్మెల్సీ కమీషన్లు తీసుకొని పనులమ్ముకుంటునట్లు చేసిన ఆరోపణ రుజువు చేయకపోతే ఎంపీపీ తన పదవికి రాజీనామా చేస్తారా అని వారు ప్రశ్నించారు. ఆమనగల్లులో మంగళవారం వారు మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడైన కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రజా సేవ చేయాలన్న ఉన్నత లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్సీ గా గెలుపొంది కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్దికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడుతున్నాడన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేని కొన్ని స్వార్థ ,అవకాశవాద రాజకీయ శక్తులు జైపాల్ నాయక్ లాంటి వ్యక్తులను అడ్డం పెట్టుకొని కసిరెడ్డిపై విమర్శలకు ఒడిగట్టిన విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. యువజన నాయకులు పరమేశ్, శ్రీను, సురేందర్‌రెడ్డి ఉన్నారు.

'సీపీఎస్ విధానం రద్దు చేయాలి'

తలకొండపల్లి : సిపిఎస్ విదానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని కొనసాగించాలని మండల పరిషత్ ఉద్యోగులు , గ్రామ కార్యదర్శులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం తలకొండపల్లి ఎంపిడిఓ శ్రీనివాసాచార్యకు వారు వినతి పత్రం అందజేశారు. పాత పెన్షన్ విదానం అమలు చేయకపోతే సెప్టెంబర్ 1 నుంచి సామూహిక సెలవులో వెళ్తామని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. భరత్‌గౌడ్, రమేశ్, కృష్ణ, రాఘవేందర్, కుత్బుని, అలివేలు, జానయ్య, అల్బర్ట్, రమేశ్, కృష్ణయ్య తదితరులు వినతి పత్రం అందజేశారు.


వినతిపత్రం ఇస్తున్న మండల పరిషత్ ఉద్యోగులు

'హరితహారం' లక్ష్యాలను పూర్తి చేయాలి : పీడీ

తలకొండపల్లి : ఈనెలాఖరు వరకు హరితహారం లక్ష్యాల పూర్తికి అధికారులు,సిబ్బంది కృషి చేయాలని మండల స్పెషలాఫీసర్, డీఆర్‌డీవో పీడీ ప్రశాంత్‌కుమార్ కోరారు. మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపట్టాలని ఆయన సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

'కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలి'

ఆమనగల్లు : ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని మండల ఎన్ఎస్‌యుఐ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఎన్ఎస్‌యుఐ అద్యక్షుడు నేనావత్ సురేశ్‌నాయక్ ఆద్వర్యంలో మంగళవారం డీఆర్‌డీవో పీడీ ప్రశాంత్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎన్ఎస్‌యుఐ నాయకులు భాస్కర్, ఫిరోజ్, శివయాదవ్, మల్లేశ్, వస్పుల శ్రీకాంత్, రాము, రాజు, రాఘవేందర్ తదితరులు వినతిపత్రం అందించారు.


వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎస్‌యుఐ నాయకులు

'విద్యారంగ సమస్యలపై ఏబీవీపీ రాజీలేని పోరాటం'

యాచారం : విద్యారంగ సమస్యలపై ఏబీవీపీ రాజీలేని పోరాటాలు చేస్తూ వాటిని సాధిస్తుందని ఏబీవీపీ జిల్లా నాయకుడు బూరదిలీప్‌గౌడ్ చెప్పారు. మంగళవారం యాచారం మండల ఏబీవీపీ ముఖ్యనాయకుల సమావేశం మాల్‌లో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. పాఠశాలల్లో ఏళ్ల తరబడి ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నా ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. ఇంటర్‌లోనే వృత్తి విద్యాకోర్సును ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కల్పించాలన్నారు. విద్యారంగాన్ని ప్రైవేటీకరణ చేయడం కోసం ప్రభుత్వం యత్నిస్తుందని చెప్పారు. సమావేశంలో మండల నాయకులు ఐల్లేష్ తదితరులున్నారు.

నియోజకవర్గంలో లక్ష గొర్రెలు ఇస్తున్నాం

గతపాలకులు గొల్లకుర్మలను పట్టించుకోలేదు

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

యాచారం : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో గొల్లకుర్మలకు లక్ష గొర్రెలను ఇస్తున్నామని దీంతో గొల్లకుర్మలకు ఉపాధి దొరుకుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చెప్పారు. అడవుల్లో గొర్రెలను ఉచితంగా మేపుకోవడానికి ముఖ్యమంత్రి అటవీశాఖ అధికారులను ఆదేశించారని ఆయన చెప్పారు. మంగళవారం యాచారం మండల పరిధి కొత్తపల్లిలో గొర్రెలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్ల వద్ద గొర్రెలకు ట్రీట్‌మెంట్ చేయాలని పశుసంవర్ధకశాఖ అధికారిని ఆదేశించారు. గతంలో ఉన్న పాలకులు గొల్లకుర్మలను ఆదుకోలేకపోయారని విమర్శించారు. ప్రతి వాడలో సీసీ రోడ్లు, భూగర్భడ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు నిధులు ఇస్తామని చెప్పారు. ఇబ్రహీంపట్నం సమీపంలో ఉన్న కళాశాలల కారణంగా నాలుగువేల మందికి ఉపాధి దొరుకుతుందని చెప్పారు. ఫార్మా కంపెనీలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ప్రతి నిరుద్యోగికి ఉపాధి కల్పించి తీరుతామని ఆయన చెప్పారు. గొర్రెలకాపరులకు ప్రభుత్వం కొండంత అండగా ఉంటుందని యాచారం ఎంపీపీ రమావత్‌జ్యోతి నాయక్ చెప్పారు. మండలంలో జరిగే అభివృద్ధి పనుల విషయం గాని ఇతర విషయాలపై తనకెలాంటి సమాచారం ఇవ్వడంలేదని ఎంపీపీ ఆందోళన చెందారు. ఇక్కడ గొర్రెల పంపిణీ ఉందనే సంగతి తెలియపరచకపోవడంలో అర్థమేమిటని ఆమె ప్రశ్నించారు. తాను దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. అంతకు ముందు మూడు లక్షల నిధులతో నిర్మించే వృద్ధుల భవన నిర్మాణం పనులకు ఐదేసీ లక్షలతో వేసే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమాలలో యాచారం జడ్పీటీసీ కె.రమేష్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటి చైర్మన్ సత్తు వెంకటరమణా రెడ్డి, గున్‌గల్, యాచారం, నందివనపర్తి, కొత్తపల్లి గ్రామాల ఎంపీటీసీలు అచ్చనమల్లిఖార్జున్, మారోజుకళమ్మ, వి.రాజునాయక్, కె.లత, మేడిపల్లి, కొత్తపల్లి ఎంపీటీసీలు మెతెశ్రీశైలం, గడల మాధవి, మార్కెట్ కమిటి డైరెక్టర్‌లు ఉడతల జంగయ్య గౌడ్, ఓరుగంటి యాదయ్య గౌడ్, టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తలారి మల్లేష్ తదితరులున్నారు. కాగా, సమావేశమనంతరం కొత్తపల్లి పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే వెళ్లిన సమయంలో విద్యార్థులు భోజనాలు చేస్తున్నారు. ప్రతి విద్యార్థి చారుతో అన్నం తింటుడడం చూసిన ఎమ్మెల్యే వంట వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కూరగాయలు పెట్టడం లేదని విద్యార్థులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు.



కర్నాటక నుంచి తెచ్చిన గొర్రెలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీపీ, జడ్పీటీసీ



యాచారం మండల మహిళాసమాఖ్య సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రమావత్‌జ్యోతి

'మహిళా సమాఖ్యను తీర్చిదిద్దడానికి అందరూ చొరవ చూపాలి'

యాచారం : మండల మహిళా సమాఖ్యను జిల్లాలోనే ఆదర్శ మహిళా సమాఖ్యగా తీర్చిదిద్దడం కోసం ప్రతి ఒక్కరు చొరవ తీసుకోవాలని, స్త్రీనిధి ఏడాదికి మూడు కోట్లకు పెంచాలని యాచారం ఎంపీపీ రమావత్ జ్యోతి అన్నారు. మంగళవారం ఆమె యాచారం మండల మహిళా సమాఖ్య సర్వసభ్యసమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. స్త్రీనిధి కోటి 66లక్షలుందన్నారు. ప్రతి మహిళ విధిగా చదువుకోవాలన్నారు. దివ్యాంగుల సంఘాలను బలోపేతం చేయాలని చెప్పారు. నిరక్షరాస్యత కారణంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు మహిళలకు అందడం లేదని ఆందోళన చెందారు. మహిళా సమాఖ్యలో రుణం తీసుకున్న మహిళా సంఘాలు బడా కంపెనీలు పెట్టి ఇతరులకు ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలన్నారు.

'తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి'

ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా జరపాలని ఇబ్రహీంపట్నం మండల బీజేవైఎం అధ్యక్షుడు మూర్తి జంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి దండె శ్రీశైలం యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఇబ్రహీంపట్నంలో జరిగిన బీజేవైఎం మండల పదాధికారుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాల్సిన బాధ్యత బీజేవైఎం కార్యకర్తలపై ఉందని అన్నారు. యువశక్తి ఆధ్వర్యంలో అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో రన్ ఫర్ భారత్ కార్యక్రమం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. గ్రామ గ్రామాన యువమోర్చా కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. సమావేశంలో యువమోర్చా నాయకులు జె.శ్రీనివాస్‌రెడ్డి, శివ, వినయ్, ఎన్.కృష్ణ, శంకర్, జి.గణేష్, అనిల్, రాజు పాల్గొన్నారు.

ఎల్లమ్మతండా, కొర్రతండాలో తీజ్ సంబరాలు..

ఉత్సవాల్లో పాల్గొన్న గిరిజనులు


మంచాల : మండల పరిధిలోని ఎల్లమ్మతండా, కొర్రతండా గ్రామాల్లో తీజ్ ఉత్సవాలు కన్నులపండువగా సాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో బాగంగా మంగళవారం ఢమేలీ సంబరాలు ఘనంగా జరిగాయి. 23న జరిగే ఘణకోర్, 24 చివరిరోజున తీజ్ ఊరేగింపు, బతుకమ్మల ఉత్సవాలు నిర్వహిస్తారు. గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే పండగల్లో తీజ్‌ను ప్రముఖంగా చెప్పుకోవచ్చు. దీనినే మొలకల పండగ అని కూడా పిలుస్తారు. ఈ పండుగ వచ్చిందంటే గిరిజన గ్రామాల్లో కోలాహలం నెలకొంటుంది. బంధువుల రాకతో ఇళ్లన్నీ కళకళలాడుతాయి. గిరిజనులు జరుపుకునే పండుగల్లో అత్యంత ఖరీదైనదిగా తీజ్‌ను చెప్పుకుంటారు. ఈ ఉత్సవాల్లో గిరిజన గ్రామీణ వాతావరణం ఆవిష్కృతమవుతుంది. ప్రతి రెండు, మూడు ఏళ్లకోసారి ఆషాడ, శ్రావణ మాసాల్లో జరుపుకునే ఈ పండగకు తండాల్లో సందడి నెలకొంటుంది.



తీజ్ పండగ సందర్భంగా బుట్టల్లో మొలకెత్తిన గింజలు

'చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు చర్యలు తీసుకోవాలి'

మంచాల : బాలబాలికల ఆరోగ్య సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ జయమ్మ, వైస్‌ఎంపీపీ దన్నెబాషయ్యలు వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని చిత్తాపూర్, ఎల్లమ్మతండా గ్రామాల్లో మంగళవారం తట్టు, రుబెల్లా వ్యాధినివారణ టీకా మందుల పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.విజయలలిత, సర్పంచ్ జిలమోనిసత్తయ్య, ఎస్‌ఎంసీ చైర్మెన్ ఏర్పుల కిష్టయ్య, ప్రధానోపాధ్యాయుడు పాండురంగయ్య, ఎస్‌ఎంసీ వైస్‌చైర్మన్ స్వప్న, ఉపాధ్యాయులు శ్రీశైలం, మల్లేష్, శ్రీనివాస్, పాండు, సంతోష తదితరులు పాల్గొన్నారు.



చిత్తాపూర్‌లో చిన్నారులకు రుబెల్లా టీకా మందు పంపిణీ

'యువత మత్తుకు దూరంగా ఉండాలి'

హయత్‌నగర్: యువత మత్తు ప్రదార్థాలకు దూరంగా ఉండాలని హయత్‌నగర్ ఎక్సైజ్ సీఐ కె. శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో హయత్‌నగర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ కె. శ్రీనివాసరావు మత్తు జీవితాలను నాశనం చేస్తుందని అన్నారు. విద్యార్థి దశలో మత్తు తీసుకున్నట్లయితే వారి భవిష్యత్ అంధకారం అవుతుంది. ఎవరైన మత్తు తీసుకుంటున్నట్లు మీ దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఇప్పటికే కొంత మంది విద్యార్థులు మత్తుకు బానిసై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మత్తు వినియోగంపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు. ఎవరైన మత్తు పదార్థాలు అమ్మిన, వినియోగించిన వారిపై చట్టరీత్య తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ మంతయ్య మాట్లాడుతూ యువత చక్కగా చదువుకు ఎదగాలన్నారు. మత్తు ప్రాణాంతకమైనతి దానికి విద్యార్థులు, యువకులు దూరంగా ఉండాలని కోరారు.

డబుల్‌రోడ్డును పొడిగించాలని వినతి

మంచాల : మంచాల-రంగాపూర్ డబుల్‌రోడ్డు విస్తరణ ఆరుట్ల గ్రామం వరకు పొడిగించాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు బి.నర్సింహ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సీపీఎం నాయకులతో కలిసి ఎంపీడీవో నాగమణికి వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచాల-రంగాపూర్ డబుల్‌రోడ్డు విస్తరణ ఆరుట్ల సమీపంలోని రైస్‌మిల్ మీదుగా వెళ్తోందని చెప్పారు. అక్కడి నుండి కిలోమీటర్ మేర ఆరుట్ల గ్రామం వరకు డబుల్‌రోడ్డును పొడిగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీంతో సమీప గ్రామాలతో పాటు నల్లగొండ జిల్లాలోని ఇతర ప్రాంతాలకు రవాణాసౌకర్యాలు మెరుగుపడతాయని చెప్పారు. ప్రభుత్వం దీనిపై తక్షణమే స్పందించి రోడ్డువిస్తరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి నూకంరవి, కె.శంకరయ్య, కొండల్, యూసుఫ్, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు గణేష్ తదితరులున్నారు.



డబుల్‌రోడ్డు విస్తరణ ఆరుట్ల వరకు పొడిగించాలంటూ ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

అధికారులు సమన్వయంతో

ముందుకు సాగాలి : డీఆర్డీవో పీడీ



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీవో పీడీ ప్రశాంత్ కుమార్

ఆమనగల్లు: ప్రభుత్వ పథకాల లక్ష్యాల పూర్తికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని డీఆర్డీవో పీడీ ప్రశాంత్‌కుమార్ కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాలలో సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని ఆయన సూచించారు. అసంపూర్తి పనుల పూర్తికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం మండల అధికారులతో సమీక్షసమావేశం నిర్వహించారు. ప్రధానంగా హరితహారం పథకంపై సమావేశంలో చర్చించారు. అన్ని గ్రామాలలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసి వాటిని నాటేలా చూడాలని మండల అధికారులను ఆదేశించారు. హరితహారం కార్యక్రమంలో మహిళలు, రైతులు, యువజన సంఘాల సభ్యులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొనేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయితీ పరిధిలో వచ్చే వారం లోపు 25 వేల వరకు మొక్కలు నాటేట్లు చూడాలని ప్రశాంత్ కుమార్ సూచించారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేటట్లు చూడాల్సిన బాధ్యత గ్రామ కార్యదర్శులపై ఉందన్నారు. గ్రామాలలో తాగునీటి పైపులైన్ల లీకేజిలను సరిచేసి అంటు వ్యాధులు ప్రబలకుండ చూడాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో వెంకట్రాములు, డీఈ తిరుపతి రెడ్డి, ఈవోపీఆర్డీ అనురాధ, సడీపీవో సుగుణ, ఏఈలు రమేశ్ గౌడ్, కృష్ణయ్య, సృజన, ఎమ్ఈవో రామేశ్వర్‌రెడ్డి, ఏపీవో మాధవరెడ్డి, ఏపీఎమ్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రులను

ప్రశాంతంగా పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్‌రావు

పేట్‌బషీరాబాద్: గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా పూర్తిచేసేందుకు పోలీసు యంత్రాంగం కృషి చేయాలని ఏసీపీ ఏ.శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం ఏసీపీ పరిధిలోని దుండిగల్, శామీర్‌పేట్, మేడ్చల్, అల్వాల్, పేట్‌బషీరాబాద్, పోలీసులు, గ్రామాల సర్పంచ్‌లు, మండపాల నిర్వాహకులతో సూర్య కన్వెన్షన్‌లో ఏసీపీ ఏ.శ్రీనివాస్‌రావు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యేటా గణేష్ నిమజ్జనం సందర్భంగా జాగ్రత్తలు తీసుకుంటున్న ప్రతి సారి కొత్తగానే పని చేయవలసి ఉంటుందన్నారు. గణేష్ మండపాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు క్షేత్రస్థాయిలో ఇన్‌స్పెక్టర్‌లు పర్యవేక్షించాలని ఆదేశించారు. నవరాత్రులతో పాటు బక్రీద్ పండుగ వచ్చినందున ఎలాంటి అపశ్రుతులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సున్నితమైన, సమస్యాత్మకమైన ప్రాంతాల్లో అనునిత్యం నిఘాను ఉంచాలని సూచించారు. ప్రతి కమిటీ యొక్క ఆర్గనైజర్ వినాయక విగ్రహం ప్రతిష్ఠించిన స్థలం ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా ఉండాలని చూసుకోవాలన్నారు. వినాయకున్ని ప్రతిష్ఠించిన మండపం వద్ద 24గంటలు ఒకరు లేక ఇద్దరి వ్యక్తుల పరిశీలనలో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. మండపానికి దూరంగా వాహనాలను నిలుపుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండపం వద్ద సరిపోను లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా మండపాల నిర్వాహకులకు సూచనలు, సలహాలు చేయాలన్నారు. నిమజ్జనం రోజున ఊరేగింపులో క్యూలైన్ పాటించే విధంగా చూడాలన్నారు. వినాయక శోభా యాత్ర జరుగు సమయంలో మజీద్‌ల వద్ద, దర్గాల వద్ద, ఇతర మతస్తులకు సంబంధించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగుకుండా బందోబస్తు నిర్వహించాలన్నారు. యాత్రలో డీజే సిస్టంను ఉపయోగించకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ సీఐ శంకరయ్య, శామీర్‌పేట్ సీఐ భాస్కర్‌రెడ్డి, అల్వాల్ సీఐ శ్రీకాంత్‌గౌడ్, మేడ్చల్ సీఐ వెంకట్‌రెడ్డి, పేట్‌బషీరాబాద్ సీఐ రవిచంద్ర, సిబ్బంది, గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఆసరా అవస్థలు

మొయినాబాద్: జిల్లాలో ఆసారా పింఛన్ల కోసం ఎదురు చూపులు మొదలయ్యాయి. ప్రతి నెల రెండో వారంలో పింఛన్లు తీసుకునే లబ్ధిదారుల్లో చాల మందికి నేటి వరకు పింఛన్ డబ్బులు అందలేదు. అందుకు గ్రామీణ తపాలా సేవకులు (డాక్ సేవకులు) చేపడుతున్న సమ్మె కారణం. తపాల సేవకుల నిరవధిక సమ్మె కారణంగా జిల్లాలో వృద్ధులు, వితంతువు, వికలాంగులు తదితరులకు అందాల్సిన పింఛన్లు ఆగిపోయాయి. లబ్ధిదారుకు ఇప్పట్లో పింఛన్లు అందే సూచనలు కనిపించడం లేదు. ఈ నెల 16 నుంచి సమ్మె చేస్తున్న తపాలా సేవకులు వారి సమస్యలు పరిష్కరించే వరకు విధుల్లో చేరే అవకాశాలు కనిపించడం లేదు. దీంతో ఈ నెలాకరుకైనా పింఛన్లు అందుతాయో లేదోనన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రంగారెడ్డి జిల్లాలో 1,70, 124 మంది లబ్ధిదారులకు ప్రతి నెల పింఛన్లు అందజేస్తున్నారు. వీరిలో 1,22,898 మంది లబ్దిదారులకు పోస్టాఫీసుల ద్వారా, 47,226 మందికి బ్యాంకుల ద్వారా పంపిణీ చేస్తున్నారు. జూన్ నెలకు సంబంధించిన పింఛన్ డబ్బులను ప్రభుత్వం ఈ నెల 16న విడుదల చేసింది. ఆసరా లబ్ధిదారులకు ఇవ్వాల్సిన రూ.19.54 కోట్లలో రూ.14.39 కోట్లు పోస్టాఫీసుల్లో జమ చేయగా రూ.5.16 కోట్లు బ్యాంకుల్లో జమచేశారు. ఈ డబ్బులను సంబంధిత సిబ్బంది ఆసరా పథకంలో భాగంగా పింఛన్లు పొందుతున్న వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలకు రూ. 1000, రూ.1500 చొప్పున పింఛన్లు అందజేస్తున్నారు. ప్రస్తుతం ఈ పింఛన్లను పోస్టాఫీసులు, బ్యాంకుల ద్వారా లబ్ధిదారులకు అందజేస్తున్నారు.

పింఛన్ల కోసం..

పంఛన్ల కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం పింఛన్ డబ్బులు విడుదల చేసినా గ్రామీణ తపాలా సేవకుల సమ్మెతో అవి లబ్ధిదారలకు అందడం లేదు. జిల్లాలో అత్యధిక మందికి పోస్టాఫీసుల ద్వారానే పింఛన్లు అందిస్తున్నారు. ఈ నెల 16 నుంచి తపాలా సేవకులు నివధిక సమ్మెలో ఉండటంతో లబ్దిదారలకు ఇవ్వాల్సిన పింఛన్ డబ్బులు పోస్టాఫీసుల్లోనే నిలిచిపోయాయి. జిల్లాలో కేవలం 4 శాతం మంది లబ్ధిదారులకు మాత్రమే పోస్టాఫీసుల ద్వారా పింఛన్లు అందినట్లు సమాచారం. బ్యాంకుల ద్వారా ఇప్పటి వరకు 40 శాతం మంది లబ్ధిదారులు పింఛన్లు తీసుకున్నారు. అయితే పోస్టాఫీసుల ద్వారా పింఛన్లు తీసుకునే వారు మాత్రం తపాలా సిబ్బంది సమ్మె విరమంచే వరకు ఆగాల్సిందే. వారు సమ్మె ఎప్పుడు విరమిస్తారు. పింఛన్లు ఎప్పుడు అందుతాయోనని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. తపాలా సిబ్బంది సమ్మెలో ఉన్న విషయం తెలియని చాలా మంది వృద్ధులు ఇతర ఆసరా పింఛన్ లబ్ధిదారులు ప్రతి రోజు పంచాయతీ కార్యాలయాలతో పాటు పోస్టాఫీసుల వద్ద పడిగాపులు గాస్తున్నారు.

గ్రామీణ పాంతాల్లో చాల మంది వృద్ధులు వితంతువు, వికలాంగులు ప్రతి నెల తమకు వచ్చే పింఛన్ డబ్బులతోనే కాలం వెళ్ల దీస్తున్నారు. ఈ నెల 20 తేదీ దాటినా పంఛన్ డబ్బులు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. పింఛన్ దారులకు సంబంధించిన వివరాలతో పాటు బయే మెట్రిక్ మిషన్లు తపాలా సేవకుల వద్ద ఉన్నాయి. దాంతో వారు విధుల్లోకి వస్తేనే పింఛన్లు ఇచ్చే అవకాశం ఉంటుంది. ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా పించన్లు ఇచ్చే అవకాశాలు సైతం కనిపించడం లేదు.

జిల్లాలో ఆసరా పింఛన్ లబ్దిదారులు

వృద్ధాప్యం	61518 మంది
వితంతువులు	73883 మంది
వికలాంగులు	26722 మంది
చేనేత కార్మికులు	711 మంది
గీత కార్మికులు	1905 మంది
బీడీ కార్మికులు	17 మంది
ఒంటరి మహిళలు	5368 మంది
మొత్తం :	170.124 మంది

ప్రతిరోజు పోస్టాఫీసు చుట్టూ తిరుగుతున్నాం



పింఛన్ కోసం ప్రతి రోజు పోస్టాఫీసుకు వెలుతున్నాం. పింఛన్ ఇచ్చే సార్లు సమ్మె చేస్తున్నారని చెబుతున్నారు. డబ్బులు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. అధికారులు స్పందించి పింఛన్ ఇప్పించేలా చూడాలి.

-వళ్లూరి వెంకటయ్య, అప్పారెడ్డిగూడ, మొయినాబాద్ మండలం

ఎప్పుడిస్తారో తెలియడం లేదు



పింఛన్ ఎప్పుడొస్తుందో తెలియడం లేదు. ప్రతి నెల రావాల్సిన పింఛన్ కోసం వారం రోజులుగా ఎదురు చూస్తున్నాం. సంబంధిత సిబ్బందిని అడిగితే సమాధానం చెప్పడం లేదు. డబ్బులు రాకపోవడంతో మందులకు ఇబ్బందిగా ఉంది.

-చందారెడ్డి, వికలాంగుడు, సురంగల్, మొయినాబాద్ మండలం

26 నుంచి రాజీవ్ స్వగృహ ఇళ్లకు ఆన్‌లైన్ బుకింగ్!

హైదరాబాద్,ఆగస్టు22(ఆంధ్రజ్యోతి): రాజీవ్ స్వగృహప్రాజెక్టు ద్వారా నిర్మించిన ఇళ్లను ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈనెల 26 నుంచి ఆన్‌లైన్ బుకింగ్‌లను ప్రారంభించనున్నారు. ముందుగా ప్రకటించినట్టుగానే కేవలం మూడు నెలల గడువును మాత్రం ఇవ్వనున్నారు. మూడు నెలల్లో ఉద్యోగులు ఇళ్ల కొనుగోలు కోసం నమోదు చేసుకోకపోతే వీటిని ఇతరులకు అమ్మాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. రాజీవ్ స్వగృహ ఇళ్లను ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించిన నాటి నుంచే ఉద్యోగులు వాటి ధరల పట్ల కాస్త నిరాసక్తిగానే ఉన్నారు. కొంత కాలం క్రితం కొందరు ఉద్యోగ సంఘాల నాయకులు వెళ్లి ధరల విషయంలో వెసులుబాటు కల్పించాలని కోరినా ప్రభుత్వం ససేమిరా అనడంతో ఉద్యోగులు ఏం చేయాలన్న దానిపై తర్జన భర్జన పడుతున్నారు. అయితే ఉద్యోగులు ఈ ఇళ్లను కొనుగోలు చేసేందుకు మూడు నెలల గడువు మాత్రమే ప్రభుత్వం ఇచ్చింది. ఆన్‌లైన్ బుకింగ్‌కు స్పందన రాకపోతే ఇతరకు ఈ గృహాలను అమ్మే విషయాన్ని పరిశీలిస్తామని అధికారులు తెలిపారు. బండ్లగూడలో నిర్మించిన 3,719 ఇళ్లను మొదటి దశలో విక్రయించనున్నారు. పారదర్శకంగానే ఇళ్లను విక్రయించడానికి రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ తరపున ఆన్‌లైన్ ప్రక్రియను ఈ నెల 26 నుంచి ప్రారంభించనున్నారు. సెక్రటేరియట్‌లో గృహ నిర్మాణశాఖ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతల మీదుగా ఆన్‌లైన్ బుకింగ్ వెబ్‌సైట్‌ను ప్రారంభించనున్నారు. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రత్యేక అప్లికేషన్‌ను అభివృద్ధి చేసింది. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన ఫ్లాట్‌లను నిర్మించింది. ప్రస్తుతం 2750కి పైగా ఫ్లాట్‌లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నట్టు అధికారులు తెలిపారు. మొదటి దశలో బండ్లగూడలో 2245 ఫ్లాట్‌లను, పోచారంలో 1474 ఫ్లాట్లను రాజీవ్ స్వగృహ అధికారులు విక్రయించనున్నారు. ప్రతి ఫ్లాట్‌కు ప్రత్యేకంగా ధరను నిర్ణయించి అమ్మకాలు చేయనున్నారు. బండ్లగూడలో నిర్మాణం పూర్తిచేసుకున్న ఇళ్లకు చదరపు అడుగుకు 1900 రూపాయలుగా, సెమీ ఫినిష్డ్ ఫ్లాట్స్‌కు 1700 రూపాయలుగా నిర్ణయించారు. అలాగే పోచారంలో నిర్మాణం పూర్తయిన ఫ్లాట్స్‌కు చదరపు అడుగుకు 1700 రూపాయలు, సెమి ఫినిష్డ్ వాటికి 1500 రూపాయలుగా నిర్ణయించారు. ఫ్లాట్‌ల అమ్మకం ద్వారా ప్రభుత్వానికి దాదాపు 545 కోట్ల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

రీ సర్వేకు సంబంధించి రైతులతో సమావేశం

● మరోసారి సర్వే నిర్వహించి తుది రూపునిస్తామన్న ఆర్డీవో మధుకర్‌రెడ్డి



భూమలుకు సంబంధించిన మ్యాప్

ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లా తుర్కగూడ, ఎర్రకుంటలలో ఇటీవల నిర్వహించిన భూమలు రీ సర్వేకు సంబంధించి మంగళవారం తుర్కగూడ పంచాయతీ కార్యాలయంలో భూముల డ్రాఫ్ట్ మ్యాప్‌తో సమావేశమైన అధికారులు రైతులతో గ్రామ సభ నిర్వహించి అభిప్రాయాన్ని సేకరించారు. ఎర్రకుంట మ్యాప్ మాత్రమే స్దిదమైనందున ఆదే రెవెన్యూ రైతులతో సమావేశమైనారు. డీజీపీఎస్ సర్వే ఆధారంగా ఈ నెల 12 నుండి 15 వరకు నిర్వహించిన సర్వే మ్యాప్‌ను ఇబ్రహీంపట్నం ఆర్డీవో మధుకర్‌రెడ్డి, తహసీల్దారు కె.వెంకట్‌రెడ్డిలు రైతుల ముందుంచి వివరాలను వెల్లడించారు. ఎర్రకుంట రెవెన్యూలో 129 ఎకరాల్లో రైతు వారీగా సర్వే నిర్వహించగా పలువురు రైతులకు సంబందించి భూముల్లో పొజిషన్లో గుంటల్లో తేడాలు రావడంతో రైతులు తమ అభిప్రాయం వెలిబుచ్చారు. రైతులు చూపిన హద్దుల ఆధారంగానే ఈ సర్వే నిర్వహించినప్పటికీ ఈ తేడాలు రావడానికి గల కారణాలను ఆర్డీవో మధుకర్‌రెడ్డి రైతులకు చెప్పారు. గతంలో 1936 ప్రాంతంలో నైజాం సర్కారు కాలంలో గొలుసులతో ఈ సర్వే నిర్వహించడం జరిగిందని తదనంతరం భూముల క్రయి విక్రయాలు, రోడ్డు ఇతరత్రా సాగు సమయంలో హద్దులు అటు ఇటుగా మారడం లాంటవి చోటు చేసుకున్నాయని ఆయన రైతులకు వివరించారు. ఈ తేడాలకు సంబందించి మరోసారి సర్వే నిర్వహించి తుది రూపు నిస్తామని ఆయన చెప్పారు. ఈ సర్వే సమయంలో కొందరు రైతులు లేకపోవడంతో హద్దుల్లో కొన్ని తేడాలు వచ్చాయని ఇది తుది నిర్ణయం కాదని మరోసారి రైతు వారీగా సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని ఆయన అన్నారు. ఇక్కడ పూర్తి స్థాయిలో భూ విస్తీర్ణంలో మార్పు లేదని రైతు వారీగా హద్దుల్లోనే తేడాలు ఉన్నందున రైతులు కూడా సహకరించినట్లయితే సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. దీనికి ఎక్కువ శాతం రైతులు అంగీకారం తెలిపారు. ఈ విసయమై ఆర్డీవో విలేకరులతో మాట్లాడుతూ రైతుల అభిప్రాయం కూడా కలెక్టర్‌కు నివేదిస్తామని బుధవారం సీఎం కేసీఆర్‌తో ఈ సర్వేకు సంబంధించి హై లెవల్ కమిటీ సమావేశమై దీనిపై చర్చిస్తుందని చెప్పారు. గుంటల్లో తేడాలు వస్తున్న విషయం రైతులుకూడా ఆకలింపు చేసుకున్నారని ఒకటి రెండు దపాల్లో రైతులతో సమావేశమై తుది రూపు నిస్తామని అన్నారు. ఈ సమావేశంలో వీఆర్వో మల్లారెడ్డి, సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.



మండల కేంద్రం శంషాబాద్‌లో మెగాస్టార్ చిరంజీవి అభినులు మంగళవారం చిరంజీవి 62వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంషాబాద్‌లోని అనాథాశ్రమంలో అభిమాన సంఘం మండల అధ్యక్షుడు జిలేబీశ్రీను నేతృత్వంలో ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు. జిలేబీ శ్రీను పుట్టిన రోజు (40)వపుట్టిన రోజు వేడుకలు ఈ వేడుకల్లో కలిపి జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విష్ణు, రవి, వెంకటేశ్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు. **- శంషాబాద్**

తహసీల్దార్ కార్యాలయం ఎదుట గీతకార్మికుల నిరసన

శంషాబాద్ : రాయన్నగూడ గ్రామంలో హరిత హారం కార్యక్రమం ద్వార నాటిన ఈత చెట్లను గ్రామ సర్పంచ్ భర్త భిక్షపతి రెండు వేత ఈతమొక్కలను జేసీబీతో తొలగించారని ఆ గ్రామానికి చెందిన గౌడసంఘం గీతాకార్మికులు మంగళవారం మండల కేంద్రంలోని మండల తహసీల్దారు కార్యాలయం ఎదుట బైటాయించి ఆందోళన చేశారు. అనంతరం రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ కార్యాలయానికి వెళ్లి సూపరిండెంట్ జనార్ధన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గీతాకార్మికులు చేస్తున్న ఆందోళనతో తహసీల్దారు కార్యాలయం ఎదుట ఉద్రిక్తత నెలకొంది. రాయన్నగూడ నుంచి వచ్చిన గీతాకార్మికులు ముందుగా తహసీల్దారు కార్యాలయంలోని వీఆర్వో జగదీశ్వరీ వద్దకు వెల్లి ప్రభుత్వం, ఎక్సైజ్‌శాఖతో కలసి తమ గౌడసంఘం కార్మికులు కలసి నెల రోజుల క్రితం హరితాహారం కార్యక్రమం ద్వారా ఎక్సైజ్ అధికారులు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌తో కలసి మొక్కలు నాటామని మరి ఆ మొక్కలను తమ గౌడసంఘం ట్యాంకర్లద్వార నీటిని తెప్పించి ఆ చెట్లకు పోసి ఎంతో కష్టపడి పెంచామన్నారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్పంచ్ భర్త భిక్షపతితో రెవెన్యూ అధికారులు కుమ్మకై రాత్రికి రాత్రి జేసీబీతో చెట్లను ఎలా తొగిస్తారని వాగ్వివాదానికి దిగారు. దీంతో కార్యాలయంలో కూడ ఉద్రిక్తత నెలకొంది. తహసీల్దారు తనకు చెప్పినందునే చెట్లు తొలగించానని చెప్పారు. ఒక వైపు ప్రభుత్వం హరితహారం కార్యక్రమం కింద చెట్లు నాటిస్తుంటే రెవెన్యూ అధికారులు ఎలా తొగిస్తారని నిలదీశారు. ఈ దశలో డిప్యూటీ తహసీల్దారు శంకర్ అక్కడి చేరుకొగా ఆయనను సైతం సభ్యులు పచ్చని చెట్లను ఎలా తొలగిస్తారని నిలదీశారు.దీని ఆయన స్పందిస్తు ఈ సంఘటను బాధ్యులైన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తొలగించిన ఈత చెట్ల స్థానంలో మరిన్ని చెట్లు పెట్టిస్తానని హామీ ఇచ్చారు. కార్మికులు కొంత శాంతించి సమీపంలో ఉన్న జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ కార్యాలయానికి వెల్లారు. సూపరిండెంట్ జనార్ధన్‌రెడ్డిని కలసి వినతిపత్రం సమర్పించారు. అక్రమంగా ఈత చెట్లను తొలగించిన వీఆర్వో జగదీశ్వరితో పాటు సర్పంచ్ భర్త భిక్షపతిలపై కఠిన చర్యలు తీసుకోవాలని విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని చట్ట ప్రకారం నింధులపై కేసు నమోదుచేయాల్సి వచ్చినా వెనుకాడబోమని చెప్పడంతో గీతాకార్మికులు శాంతించి ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో రాములుగౌడ్, నరేందర్, చిన్ననర్సింహ్మా, కృష్ణ, శ్రీకాంత్, వీరేశం, రాజలింగం,రవీందర్, రామచంద్రయ్య, లక్మయ్య తోపాటు గీతాకార్మికసంఘం నాయకుడు పీ. నర్సింహ్మాగౌడ్ లు పాల్గొన్నారు.



ఎక్సైజ్ సూపరింటెడెంట్‌కు వినతిపత్రం ఇస్తున్న గీతకార్మికులు

వినాయకచవితి, బక్రీద్ పండుగలను
శాంతియుతంగా జరుపుకోవాలి : ఏసీపీ



మాట్లాడుతున్న ఏసీపీ మల్లారెడ్డి

మహేశ్వరం : వినాయక చవితి , బక్రీద్ పర్వదినాలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న మండపాలకు సంబంధిత పోలీసు, విద్యుత్తు, గ్రామ పంచాయితీ అనుమతులు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. మండపాల వద్ద రాత్రి 10 గంటల సమయంకెల్లా మైకులు నిలిపివేయాలన్నారు. నిమజ్జనం సందర్భంగా మండలంలోని చెరువుల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మహేశ్వరం సీఐ సునీల్, వివిధ పార్టీల నాయకులు, ముస్లీం సోధరులు , పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో..

కందుకూరు: వినాయక మండపాలకు పోలీస్,విద్యుత్ అనుమతులను తప్పని సరిగ్గా తీసుకోవాలని కందుకూరు సీఐ విజయ్‌కమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని టంకరి రాంరెడ్డి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పీస్‌కమిటీ సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలు ఒకే వద్ద మండపాలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నించాలన్నారు. లేని పక్షంలో గ్రామ కంఠంలో ఏర్పాటు చేసిన నిర్వాహకులు పంచాయితి కార్యాలయం ద్వారా అనుమతులు పొందాలని, ప్రవేటు వ్యక్తుల స్థలాల్లో ఏర్పాటు చేసిన నిర్వాహకులు ఆ ప్లాటు యాజమానితో అనుమతి పత్రాన్ని తీసుకోవాలన్నారు. విద్యుత్ అధికారులతో ప్రత్యేకంగా అనుమతులు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు సాధ మల్లారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు కళ్లెం సధానంద్‌గౌడ్, కొత్తగూడ సర్పంచ్ ఆర్ యాదయ్య పాల్గొన్నారు.

'యువత దేశాభివృద్ధికి కృషి చేయాలి'

కందుకూరు: యువత దేశాభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని కందుకూరు ఎంపీపీ అశోక్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విద్యామహి జూనియర్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువజన సంఘాల నాయకులకు నిర్వహించిన యూత్ క్లబ్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. యువత రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ ఫథకాలను లబ్ధిదారులకు చేరవేయడానికి ముందుండాలని కోరారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎడ్ల బాల్‌రాజ్ మాట్లాడారు. విద్యార్థులు విద్యార్థి దశ పూర్తి అయిన వెంటనే నిస్వార్థంతో ప్రజాసమస్యలపై పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం వాలంటరీలు సామ సురేందర్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మల్లారెడ్డి, యువజన సంఘాల నాయకులు ప్రభాకర్, అప్సర్, శ్రీరాములు, శ్రీ శైలం, వంశీధర్‌రెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

'ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి'

మహేశ్వరం : ఆర్టీసీ డిపోలో పని చేస్తున్న కార్మికులకు 2017 నుండి రావాల్సిన పే స్కేల్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మహేశ్వరం ఆర్టీసీ డాపో ముందు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఒక్క రోజు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ సెక్రెటరీ గౌర పెంటేష్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడంలో సంబంధిత ఉన్నతాధికారులు విఫలమయినందున కార్మికులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. డిపోలో డ్యూటీ బుకింగ్ కార్మికుల సీనియార్టీ ప్రకారం అమలు చేయాలన్నారు. రూట్ సర్వే నిర్వహించి రన్నింగ్ సమయం ఇవ్వాలన్నారు. ఎంటీడబ్ల్యూ చట్టం ప్రకారం డబుల్ డ్యూటీకి డబుల్ వేజెస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నాలుగు సంవత్సరాలు సరపడే యూనిఫాంలను అందజేయాలన్నారు. ఆర్టీసీని కార్పొరేషన్ నుంచి మినహాయించి ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్, కండక్టర్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలి, ముఖ్యంగా కార్మికుల తల్లిదండ్రులకు సూపర్‌స్పెషాలిటీ వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కార్మికులు పాల్గొన్న సకల జనుల సమ్మె కాలం వేతనంతో కూడిన సెలవు దినాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సిహెచ్. శివయ్య, పాండు, ఎండి. మహ్మద్, సుదర్శన్, భాస్కర్, అశ్వక్, సిఖిందర్, రషీద్, టి. రాహుల్, ఎంఎ. ఖాన్, రాంచంద్రయ్య, పి. భాస్కర్, రాజు, జగదీష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

మున్నూరు కాపు మహాసభ కరపత్రం విడుదల



శంషాబాద్ : మున్నూరుకాపుకాపుసంఘం సభ్యులు తమ హక్కుల సాధన కోసం ఏకమై ప్రభుత్వంతో పోరాడాలని ఆల్‌ఇండియా మున్నూరు కాపు వర్కింగ్ ప్రసిడెంట్ కొండదేవయ్య అన్నారు. మండల కేంద్రం శంషాబాద్‌లో ఈ నెల 27వ తేదీన మున్నూరుకాపు మహాసభ జరుగుతుందని తెలిపారు. ఈ మహసభ కరపత్రాన్ని శంషాబాద్‌లో విడుధల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇతర అన్ని కులాల వారు ఏకమై ప్రభుత్వంతో పోరాడి తమ డిమాండ్లు సాధించుకుంటున్నారన్నారు. వారిని స్పూర్తిగా తీసుకొని మున్నూరు కాపు మహాసభసభ్యులంతా ఏకంకావానిలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుక్కాగోపాల్,జడ్పీటీసీ బూరుకుంట సతీష్, శ్రవణ్‌కుమార్, పుట్టంపురుశోత్తంరావు, గాదేరాజశేఖర్, జీ.రాజు తదితరులు పాల్గొన్నారు.

'రైతుల సమస్యలను పరిస్కరించడంలో సర్కార్ విఫలం'

కందుకూరు: రైతుల సమస్యలను పరిస్కరించడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని కిసాన్‌మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు రాంరెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డిలు ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో మండల కిసాన్‌మోర్చ అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో పోస్టర్‌ను విడుదల చేసిన సందర్భంగా మాట్లాడారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన వాగ్ధానాలను ముఖ్యమంత్రి కేసిఆర్ అధికారం చేపట్టాక అమలు చేయడం లేదన్నారు. రైతుల సమస్యలను పరిష్కాం కోసం ఈ నెల 28న మహేశ్వరం మండల పరిదిలోని తుక్కుగూడ గ్రామంలో తమ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రైతు పంచాయితీ సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సదస్సుకు బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి మురళీధర్‌రావు హజరౌతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు సాధ మల్లారెడ్డి, నాయకులు అంజయ్య, మాధవాచారి, తలసాని జగదీశ్వర్‌రెడ్డి, కొంతం జంగారెడ్డి, భూమరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'గురుకుల పాఠశాలకు భవనాలను ఏర్పాటు చేయాలి'

కందుకూరు: గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా నాయకుడు చింతకింద రమేష్ ఆరోపించారు. మంగళవారం మండల పరిదిలోని బైరాగిగూడ గ్రామంలో గల గిరిజన గురుకుల పాఠశాలను ఆసంఘం మండల శాఖ అధ్యక్షుడు డి. శ్రీకాంత్ ఆధ్వర్యంలో తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్న సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభించిన గురుకుల పాఠశాలలకు పక్కాభవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం నాయకులు జైన్, టి.వినోద్‌చారి, నవీన్‌గౌడ్, మహేష్‌గౌడ్, రజినీకాంత్, మహేందర్ పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న నాయకులు

హుడా నర్సరీలో కాంట్రాక్ట్ కార్మికుల ఆందోళన

శంషాబాద్ : శంషాబాద్‌లోని హుడాకాలనీలో గల హుడా నర్సరీ కార్మికులు మంగళవారం ఆందోనకు దిగారు. తమకు కాంట్రాక్టర్ సకాలంలో జీతాలు ఇవ్వడంలేదని అందుకే ఆందోళన చేస్తున్నట్టు చెప్పారు. వెంటనే ప్రభుత్వం తమకు జీతాలు నేరుగా చెల్లించాలని డిమాండ్ చేశారు. టీఆర్ఎస్ కార్మిక విభాగం నాయకుడు ఆనంద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈ సమస్యను వెంటనే గుర్తించి కార్మికులు కోరినట్టుగా నేరుగా జీతాలు ఇవ్వాలని కోరారు.



ఆందోళన చేస్తున్న కార్మికులు

‘మురుగుకాలువకు పైకప్పు నిర్మించాలి’

షాద్‌నగర్ అర్బన్: గాంధీనగర్ కాలనీలో మురుగునీటి కాల్వపై పైకప్పు నిర్మించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శిథిలావస్థకు చేరుకున్న రెండు మురుగుకాల్వపై నూతనంగా పైకప్పు నిర్మించి మరో మురుగుకాల్వపై నిర్మించకపోవడంతో వాహనచోదకులతో పాటు పాదాచారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి కాల్వపై పైకప్పు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.


పైకప్పు నిర్మించని మురుగుకాలువ

ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి

● గణేష్ నవరాత్రోత్సవాలపై సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్ టౌన్: వినాయక ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించడానికి ఉత్సవ కమిటీతో పాటు పలు శాఖల అధికారులు, పోలీసులు కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కోరారు. ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం ఆర్డీవో కృష్ణ ఆధ్వర్యంలో ఉత్సవాలపై గణేష్ ఉత్సవ కమిటీ, రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, ట్రాన్స్‌కో, ఎక్సైజ్, మున్సిపాలిటీ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యంగా మద్యం విక్రయాలను పూర్తిగా అరికట్టి మండప నిర్వాహకులు మద్యానికి దూరంగా ఉండే విధంగా చూడాలని ఎక్సైజ్ అధికారులను కోరారు. మండపాల వద్ద విద్యుత్ సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌కో ఏడీఈ నవీన్‌కుమార్‌కు సూచించారు. నిమజ్జనం కార్యక్రమాన్ని విధిగా సాయంత్రం నాలుగు గంటలకే ప్రారంభించేలా చూడాలన్నారు. ప్రోత్సహించాలని గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు బండారి రమేష్, అధ్యక్షుడు అందె బాబయ్యకు సూచించారు. ఊరేగింపులో భక్తి పాటలు, భజనలు, కోలాటాలు మాత్రమే ప్రదర్శించాలని ఎమ్మెల్యే కోరారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ విశ్వం, తహసీల్దార్ రామారావు, ఎంపీడీవో రాజేశ్వరి, ట్రాన్స్‌కో ఏడీ నవీన్‌కుమార్, ఎక్సైజ్ ఎస్‌ఐ మధుసూదన్‌రావు, ఫైరర్ భీముడు, ఏఎస్‌ఐ రాంచందర్ పాల్గొన్నారు.

వినియోగదారుల సమస్యలను పరిష్కరిస్తాం

● సీజీఆర్‌ఎఫ్ చైర్మన్ భజరంగబాబు


ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఫోరం సభ్యులు

షాద్‌నగర్ అర్బన్: విద్యుత్తు వినియోగదారుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కారానికి గ్రీవెన్సడే నిర్వహిస్తున్నట్లు సీజీఆర్‌ఎఫ్ చైర్మన్ భజరంగబాబు తెలిపారు. షాద్‌నగర్ పట్టణంలోని విద్యుత్తు కార్యాలయ ఆవరణలో వినియోగదారుల ఫోరం ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి మంగళవారం ఫిర్యాదులను స్వీకరించారు. వినియోగదారుల సమస్యను 45రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. సమావేశంలో డీఈ రాజారాంరెడ్డి, ఏడీఏ నవీన్, టెక్నికల్ మెంబర్ పాండ్య, మెంబర్ ఆఫ్ ఫైనాన్స్ శోభారాణి, నాగమణి, మెంబర్ కన్స్యూమర్ అంజద్‌అలీ, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నేడు మంత్రి రాక

కేశంపేట: మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామానికి బుధవారం మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ రానున్నట్లు ఎంపీపీ వర్కాల లక్ష్మమ్మ, టీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కృష్ణవేణి వెంకటేష్ తెలిపారు. గ్రామంలో 13 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు

షాద్‌నగర్ అర్బన్: సినీనటుడు చిరంజీవి జన్మదిన వేడుకలను పట్టణంలో మెగా ఫ్యామిలీ అభిమాన సంఘం, టీం రాంచరణ్ ఆధ్వర్యంలో స్థానిక రామకృష్ణ థియేటర్‌లో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. చిరంజీవి సామాజిక సేవా కార్యక్రమాలను అభిమానులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో రాజునాయక్, అష్రఫ్, మల్లేష్, మంగ్యనాయక్ పాల్గొన్నారు.

‘కుల వృత్తులకు ప్రోత్సాహం’

కేశంపేట: ప్రభుత్వం కుల వృత్తులకు ప్రోత్సాహం అందిస్తోందని, వారి సంక్షేమానికి పథకాలను అమలుచేస్తోందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పోమాల్‌పల్లి, కొండారెడ్డిపల్లి గ్రామాల్లో లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. పోమాల్‌పల్లిలో 47, కొండారెడ్డిపల్లిలో 55 యూనిట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని కులాల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లె నర్సింగ్‌రావు, తహసీల్దార్ లావణ్య, కొండారెడ్డిపల్లి సర్పంచ్ రాజు, వార్డుసభ్యులు భూపాల్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, నాయకులు పల్లె ఆనంద్‌కుమార్, వర్కాల లక్ష్మీనారాయణగౌడ్, రాంబల్‌నాయక్, జగదీశ్వర్‌గౌడ్, విజయేందర్ రెడ్డి, నారాయణరెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

అవార్డు గ్రహీతకు సన్మానం

కొందుర్గు: మండల మహిళా సమాఖ్య ఏపీఎం యాదగిరి స్వతంత్ర్య దినోత్సవం రోజున ఉత్తమ ఏపీఎంగా పురస్కారాన్ని పొందిన సందర్భంగా మంగళవారం ఆయనను మండల కేంద్రంలోని ఐకేపీ భవనంలో ఘనంగా సన్మానించారు. మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఎంపీడీవో యాదయ్య, ఈవోఆర్డీ యాదగిరిగౌడ్‌లు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుణమ్మ, ఉపాధ్యక్షురాలు మౌనిక, కార్యదర్శి భారతమ్మ పాల్గొన్నారు.

నిర్వాహకులు మద్యానికి తావివొద్దు

● శాంతి సంఘ సమావేశంలో ఎస్సై శ్రీశైలం



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ శ్రీశైలం

కొత్తూర్: గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని స్థానిక ఎస్సై శ్రీశైలం కోరారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం నిర్వహించిన శాంతి సంఘ సమావేశానికి పలువురు నాయకులు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల్లో అశ్లీలత చోటుచేసుకోరాదని, మద్యానికి తావివ్వొద్దన్నారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బి. దేవేందర్‌యాదవ్, ఉప సర్పంచ్ జె. శ్రీను, నాయకులు పి. యాదగిరి, దన్నాడ జంగయ్య, కర్రోళ్ళ సురెందర్, దాసరి నర్సింహ్మ, రాఘవేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

అటవీ భూమిని పరిరక్షించాలి

● మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

షాద్‌నగర్: ఫరూఖ్‌నగర్ మండలం కమ్మదనం అటవీ భూమిని సర్వే చేసి పరిరక్షించాలని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు కోరారు. ఈ మేరకు రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య సంరక్షణ అధికారికి, షాద్‌నగర్ ఆర్డీవో, తహసిల్దార్‌లకు లిఖితపూర్వకంగా వినతి పత్రం ఇచ్చారు. సర్వే నెంబర్ 123/3లో 824ఎకరాల 27 గుంటల భూమి ఉందని గుర్తుచేశారు. అలాగే సర్వే నెంబర్ 123/1లోని 17 గుంటల భూమిని, సర్వే నెంబర్ 123/2లోని 5 ఎకరాల భూమిని లావుని పట్టాగా ఇచ్చారని పేర్కొన్నారు. అటవీ భూమిని పరిరక్షించడానికి చర్యలు తీసుకుని వృక్ష సంపదను పెంపొందించాలని బక్కని నర్సింహులు కోరారు.

‘రికార్డులు సక్రమంగా నిర్వహించాలి’

షాద్‌నగర్ రూరల్: రైతులకు ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని తహసీల్దార్ రామారావు సూచించారు. ఫరూఖ్‌నగర్ మండలం దేవునిపల్లి, వెల్జర్ల గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి రైతు ఖాతాలో తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. దేవునిపల్లిలో 15 మంది రైతులకు వారసత్వం విరాసత్ చేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్ రవిగౌడ్, ఎంపీటీసీ రాఘవేందర్‌గౌడ్, వీఆర్వో మాణయ్య, నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

మామిడి కొమ్మల కత్తిరింపు ఎంతో అవసరం

షాద్‌నగర్ రూరల్: మామిడిలో అధిక దిగుబడికి, చీడపీడలను దూరం చేసేందుకు కొమ్మల కత్తిరింపు ఎంతో అవసరమని క్రీడా శాస్త్రవేత్త కృష్ణ తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల శివారులో ఉన్న భాస్కర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం మామిడితోటల రైతులకు శిక్షణ, అవగాహన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంట కోత తర్వాత 20 రోజుల వరకు వదిలేయాలని, వర్షాలు ఆలస్యమైతే తోటకు ఒక తడి నీరు అందించాలన్నారు. జూన్ 2 లేదా జులై మొదటి వారంలో కొమ్మలు కత్తిరించాలన్నారు. కార్యక్రమంలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ది కల్చర్ సువర్ణ, ఉద్యానశాఖ అధికారి ఉషారాణి, హెచ్‌ఈవోలు రుక్మిణి, కిశోర్, రైతులు అందెబాబయ్య, జగన్మోహన్ రెడ్డి, పోచయ్య పాల్గొన్నారు.

‘ఏకాగ్రతతోనే ఉన్నత శిఖరాలు’

షాద్‌నగర్ రూరల్: ఏకాగ్రతతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని డీఐఈవో జయప్రద బాయి తెలిపారు. మొగిలిగిద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలు కష్టపడి చదివితే భవిష్యత్తుకు పునాదులు వేసుకున్నట్లవుతుందన్నారు. ఇంటర్మీడియట్‌లో వయసు ఒడిదుడుకుల మధ్య ఉంటుందని, ఏకాగ్రతతో మంచి ఫలితాలుంటాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మణ్, ప్రిన్సిపల్ సురేందర్‌రెడ్డి, అధ్యాపకులు తులసి వెంకటేష్, భాస్కర్, రాజశేఖర్‌రెడ్డి, కిష్టప్ప, తారాశంకర్, ప్రశాంత్, సుదార్‌సింగ్, చంద్రశేఖర్, శ్రీకాంత్, మాధవి పాల్గొన్నారు.

పోమాల్‌పల్లి ప్రాథమిక పాఠశాలను షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పరిశీలించి విస్మయం వ్యక్తం చేశారు. కూలిపోయిన పాఠశాల భవనాన్ని, శిథిలావస్థలో ఉన్న గదులను పరిశీలించారు. ఇలా ఉంటే విద్యార్థులు ఎలా చదువుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల శిథిలావస్థ ఫొటోలను తనకు పంపించాలని అధికారులను ఆదేశించారు. **- కేశంపేట**



‘నీటి సమస్యను పరిష్కరించాలి’

షాద్‌నగర్ అర్బన్: షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఫరూన్‌నగర్‌లోని వివిధ కాలనీల్లో తీవ్రంగా మంచి నీటి సమస్య నెలకొందని పలు కాలనీలకు చెందిన మహిళలు మున్సిపాలిటీ అధికారులకు మంగళవారం వినితి పత్రాన్ని అందజేశారు. మున్సిపాలిటీ ద్వారా ట్యాంకర్ల ద్వారా అందిస్తున్న మంచినీరు సరిపోవడం లేదని వివరించారు. అదేవిధంగా నల్లాల ద్వారా నీరు సరఫరా ఏమాత్రం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాతల ద్వారానే ఇంతవరకు నీరు లభించిందని అవి చాలడం లేదని పేర్కొన్నారు. త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల ప్రదీప్, సుగుణమ్మ, అంబిక, వెంకటమ్మ, కవిత, లక్ష్మమ్మ, మణికంఠ, మూర్తి, సురేందర్, మహమ్మద్, రాజేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సర్పంచ్‌కు అవమానం

● సమాచారం లేకుండానే గొర్రెల పంపిణీ


భీమమ్మ, సర్పంచ్, పోమాల్‌పల్లి

కేశంపేట: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్‌కు సమాచారం ఇవ్వకుండానే గొర్రెల పంపిణీ చేశారు. పోమాల్‌పల్లి గ్రామంలో మంగళవారం గొర్రెల పంపిణీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజరయ్యారు. సర్పంచ్‌కు సమాచారం ఇవ్వకుండానే గొర్రెల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పోమాల్‌పల్లి సర్పంచ్‌గా దళిత మహిళ భీమమ్మ ఎన్నికయ్యారు. ఎన్నికైన నాటి నుంచి గ్రామంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల గురించి ఆమెకు అధికారులు సమాచారం ఇవ్వడం లేదు. భీమమ్మ సర్పంచ్‌గా ఉన్నా.. ఆమె కుమారుడు జంగయ్యను వేదికపైకి పిలిచి సర్పంచ్ అంటూ సంబోధించడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేసింది. అదే వేదికపై ఎమ్మెల్యే సమక్షంలో జంగయ్యను సర్పంచ్ అంటూ సన్మానించడం విస్మయానికి గురిచేసింది. ఈ విషయాన్ని సర్పంచ్ భీమమ్మ దృష్టికి తీసుకెళ్లగా గొర్రెల పంపిణీ కార్యక్రమం గురించి తనకు అధికారులు ఎవరూ చెప్పలేదనడం గమనార్హం.

పచ్చదనం పరుచుకున్న వేళ..



పాఠశాల ఆవరణలో ఏపుగా పెరుగుతున్న చెట్లు

పాఠశాల ప్రాంగణం...
పచ్చని తోరణం
'హరితహారం'లో 100
మొక్కల పెంపకం
మొక్కలను దత్తత
తీసుకున్న చిన్నారులు

కొందుర్గు: అదో మారుమూల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల. ఆ పాఠశాలలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయురాళ్లు విద్యార్థులకు చక్కని విద్యాబోధన చేసి మండలంలో మంచిపేరు తీసుకువచ్చారు. వారు బదిలీపై వెళ్లడంతో ఇక్కడికి బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు పాత ఒరవడిని కొనసాగిస్తూ... చెట్ల పెంపకంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంతలో ఆకుపచ్చ ఆవరణ కోసం పసిడి పచ్చని రాష్ట్రం కోసం తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మొదటి విడత హరితహారంలో భాగంగా దాదాపు 100 మొక్కలను పాఠశాల ఆవరణలో నాటారు. నాటిన ప్రతి మొక్క పెరగాలనే ఉద్దేశంతో ఉపాధ్యాయులు చేయూతనివ్వడంతో విద్యార్థులు మొక్కలను దత్తత తీసుకొని రక్షించారు. ప్రహరీ లేకపోయినా ఉపాధ్యాయులు, విద్యార్థుల శ్రమ, పట్టుదలతో ఆ పాఠశాల ప్రాంగణం పచ్చని తోరణంగా మారింది. వివరాల్లోకి వెళితే... కొందుర్గు మండలం చిన్న ఎల్కిచర్ల గ్రామ పంచాయతీ శివారు గ్రామమైన పుల్లప్పగూడలో 2000 సంవత్సరంలో 21 మంది విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడితో ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు. 2002వ సంవత్సరంలో పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉషశ్రీ, అనిత అనే ఉపాధ్యాయురాళ్లు చిన్నారులకు చక్కని విద్యను అందించడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. ఫలితంగా కొందుర్గు మండలంలో పుల్లప్పగూడ ప్రాథమిక పాఠశాలకు మంచిపేరు వచ్చింది. 2011లో ఇద్దరు ఉపాధ్యాయులు బదిలీపై ఇతర పాఠశాలలకు వెళ్లిపోవడంతో ఇక్కడికి ప్రధానోపాధ్యాయులుగా శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులుగా కె. శ్యాంసుందర్‌గౌడ్ బదిలీపై వచ్చారు. వీరిద్దరు కూడా చిన్నారులకు చక్కని విద్యను అందిస్తూనే మొక్కల పెంపకంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ప్రారంభించారు.

మొక్కల పెంపకానికి శ్రీకారం ఇలా..

పాఠశాల ఆవరణలో మొక్కలను పెంచాలనుకున్న ఉపాధ్యాయుల ఆలోచనకు ప్రభుత్వం ప్రారంభించిన తెలంగాణకు హరితహారం కార్యక్రమం స్ఫూర్తినిచ్చింది. ఇందులో భాగంగా మొదటి విడత హరితహారంలో 2015 జులై 3న ఎంపీపీ ఆవుల గాయత్రి చేతుల మీదుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించారు. పాఠశాలలో దాదాపు వంద మొక్కలను నాటారు. నీలగిరి, వేప, సిల్వర్ ఓక్, నిమ్మ, బాదం, టేకు, కానుగ, ఆస్ట్రేలియా తుమ్మ, జామ మొక్కలతో పాటు పూల మొక్కలైన మందారం, గులాబీ తదితర మొక్కలను ఉపాధ్యాయులు, విద్యార్థులు నాటారు.

మొక్కలను దత్తత తీసుకున్న విద్యార్థులు

పాఠశాల ప్రహరీ లేకపోవడంతో నాటిన మొక్కలను సంరక్షించడం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సవాలుగా మారింది. తాము నాటిన మొక్కలను ఎలాగైనా పెంచాలనే పట్టుదలకు ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, శ్యాంసుందర్ గౌడ్ వచ్చారు. దీంతో పాఠశాలలో అప్పట్లో ఉన్న 30 మంది చిన్నారులకు ఒక్కొక్కరికి 2 నుంచి 3 మొక్కలను దత్తత ఇచ్చారు. దీంతో తాము దత్తత తీసుకున్న మొక్కలను పెంచేందుకు చిన్నారులు పాఠశాలలో ఉన్న నల్లా ద్వారా వచ్చే నీటిని ఉదయం, సాయంత్రం వేళల్లో పోసేవారు. విద్యార్థులకు విద్యాబోధన చేస్తూనే మొక్కల పెంపకం గురించి ఉపాధ్యాయులిద్దరు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. మొక్కల పెంపకంపై విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గ్రామస్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. సెలవు దినాలలో విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు మొక్కల సంరక్షణ బాధ్యతను తీసుకున్నారు. వేసవికాలంలో నీటి కొరత ఏర్పడడంతో విద్యార్థులు వారి ఇళ్లలో నుంచి నీరు తీసుకువచ్చి మొక్కలకు పోసేవారు. మంచి కార్యానికి ఉపాధ్యాయులు పూనుకోవడం, మొక్కలను విద్యార్థులు దత్తత తీసుకొని పెంచడం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు సహకరించడంతో నాటిన మొక్కలు రెండు సంవత్సరాలుగా పెరిగి పెద్దవయ్యాయి. దీంతో పాఠశాల ఆవరణ మొత్తం పచ్చదనంతో నిండి పాఠశాల ప్రాంగణం పచ్చని శోభను సంతరించుకుంది. నీలగిరి, టేకు చెట్లతో పాటు పూలమొక్కలు ఆహ్లాదాన్ని కలిస్తుండడంతో పుల్లప్పగూడ ప్రాథమిక పాఠశాల మండలంలోని మిగతా పాఠశాలలకు ఆదర్శంగా మారింది. ఈ పాఠశాల ఆవరణలో పెరిగిన చెట్లు కనువిందుగా కనిపిస్తున్నాయి. పచ్చని చెట్లతో, రంగురంగుల పూలతో కళకళలాడుతుండడంతో పచ్చదనాన్ని ఆస్వాదిస్తూ విద్యార్థులు పాఠశాలు నేర్చుకుంటున్నారు. పట్టుదలకు శ్రమ తోడైతే అనుకున్నది సాధ్యమేనని నిరూపించిన ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయుడు శ్యాంసుందర్‌గౌడ్, విద్యార్థులను మండల అధికారులు, నాయకులు అభినందిస్తున్నారు.



మొక్కలను దత్తత తీసుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రతిరోజు నీరు పోస్తున్నాం

కార్తీక్, 5వ తరగతి, పుల్లప్పగూడ



నేను 3వ తరగతిలో ఉన్నప్పటి నుంచి రెండు మొక్కలకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం నీరు పోస్తున్నా. ఆ మొక్కలు ప్రస్తుతం పెరిగి పెద్దవయ్యాయి. నాలాగే ప్రతి ఒక్కరు ఒక్క మొక్కనైనా పెంచాలి.

వర్షాలు కురుస్తాయి

వైశాలి, 5వ తరగతి



చెట్లను పెంచడం వల్ల వర్షాలు కురుస్తాయని, వాతావరణం మంచిగా ఉంటుందని మా సార్లు చెప్పారు. అందువల్ల నేను దత్తత తీసుకున్న మొక్కలకు రెండు సంవత్సరాల నుంచి నీరుపోస్తున్నాం.

అందరి సహకారంతో...

శ్రీధర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు, పుల్లప్పగూడ



పాఠశాల ఆవరణలో మొక్కలు పెంచాలనుకున్నాం. దీనికి నా తోటి ఉపాధ్యాయుడు శ్యాంసుందర్‌గౌడ్‌తో పాటు చిన్నారి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు సహకరించారు. అందరి సహకారంతోనే మొక్కలు పెరిగి పెద్దవి అవుతున్నాయి.

ఇళ్లమధ్యే ప్లాస్టిక్ వ్యర్థాల

కొనుగోలు కేంద్రాలు

సేకరించిన ప్లాస్టిక్, సీసాలను ఇక్కడే అమ్ముకుంటున్న మునిసిపల్ సిబ్బంది

తీవ్ర దుర్వాసన, దోమల స్వైర విహారం

రోగాల బారిన పడుతున్నామని ఆందోళన చెందుతున్న ప్రజలు

అనంతగిరి : తాగి పారేసిన సీసాలు, పేపర్లు, ప్లాస్టిక్ వస్తువులు, తాగేసిన ప్లాస్టిక్ గ్లాసులు కొనుగోలు చేసి మునిసిపల్ సిబ్బంది ఇళ్ల మధ్యనే నిల్వ చేస్తూ వికారాబాద్ పట్టణంలో దుర్వాసన దోమల వ్యాప్తికి గురిచేస్తున్నారు. వికారాబాద్ పట్టణంలో ఇళ్ల మధ్య ఈ తతంగం నడుస్తున్నా మునిసిపల్ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పట్టణంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజి రోడ్డు, అదే విధంగా జిల్లా గ్రంథాలయం ఎదుట ఉన్న ఆర్ అండ్‌బి అతిథి గృహం పక్కన ఈ ప్లాస్టిక్ వ్యర్థాల కొనుగోలు కేంద్రాలు నడుస్తున్నాయి. నిత్యం ఖాళీ మద్యం సీసాలు, తాగి పారేసిన ప్లాస్టిక్ గ్లాసులు, వివిధ రకాల ప్లాస్టిక్ గ్లాసులు కొనుగోలు చేసి నిల్వ చేస్తుంటారు. వీటిని అప్పుడప్పుడు లారీల్లో ఇక్కడి నుండి తరలిస్తుంటారు. కాగా వర్షాలకు అవి తడిసి మురికిగా మారిపోతున్నాయి. వాటి నుంచి తీవ్ర దుర్వాసన దోమలు వ్యాపిస్తున్నాయి. ఈ దోమలు దుర్వాసన పక్కనే ఉండే గృహాలలోకి వస్తుండటంతో చుట్టు పక్కల ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. అక్కడి నుండి వచ్చే దుర్వాసనే కాకుండా దోమలు వ్యాపిస్తున్నాయి. దీంతో చిన్నారులు తరచూ వ్యాధుల బారిన పడుతున్నారని చుట్టుపక్కల వాసులు ఆరోపిస్తున్నారు. వీటిని కట్టడి చేయాల్సిన మునిసిపల్ అధికారులే పట్టణంలో సేకరించిన చెత్తను ఇక్కడ అమ్ముకుంటుండటంతో ఎవరికి చెప్పుకోవాలో వారికి తోచడంలేదు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఎదురుగా ఉన్న డంపింగ్ వద్దనుంచి పక్కనే ఉన్న బిర్యాని సెంటర్, ప్రభుత్వ అతిథి గృహంలోకి దుర్వాసన, దోమలు వ్యాపిస్తున్నాయి. నిత్యం అతిథి గృహానికి వచ్చేవారికి దోమలు చుక్కలు చూపిస్తున్నాయి. అతిథి గృహంలో ఒక్క క్షణం నిలబడలేని పరిస్థితి నెలకొంది. వెంటనే ఈ ప్లాస్టిక్ కొనుగోలు కేంద్రాలను ఊరు బయటకు తరలించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



నిల్వ చేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు



ఇళ్ల మధ్య ఉన్న కొనుగోలు కేంద్రంలో ప్లాస్టిక్ బాటిళ్లు

మునిసిపల్ సిబ్బందే ప్లాస్టిక్ అమ్మడం దారుణం

ఈశ్వర్, వికారాబాద్



ప్లాస్టిక్ వ్యర్థాల కొనుగోలు కేంద్రాలను కట్టడి చేయాల్సిన మునిసిపల్ సిబ్బందే ఇక్కడకు వచ్చి ప్లాస్టిక్ వ్యర్థాలను విక్రయిచడం దారుణంగా ఉంది. ఇది మునిసిపల్‌లో ఉన్న పాలక వర్గానికి ఎందుకు కనిపించడంలేదు.

పట్టణంలో నుంచి తరలించాలి

నిరంజన్‌రెడ్డి, బీటీఎస్ కాలనీ, వికారాబాద్



ప్లాస్టిక్ కొనుగోలు కేంద్రాలు పట్టణం నడిబొడ్డున ఉండటం అధికారులకు కనిపించడం లేదా. వాటి నుంచి దుర్వాసన, దోమలు వస్తున్నాయి. మునిసిపల్ అధికారులు ఏం చేస్తున్నట్టు. తక్షణమే వీటిని ఇక్కడి నుంచి తరలించాలి.

పండుగల మాసం..

భాద్రపదం

- దేవతామూర్తులకు, పితృదేవతల పూజలకు ఉత్కృష్టం ఈ మాసం
- శ్రాద్ధ విధులకు అత్యంత శ్రేష్ఠం

భాద్రపద మాసం అనగానే అందరికీ గుర్తొచ్చేది వినాయక చవితి పర్వదినమే. కానీ వరాహ జయంతి, వామన జననం, రుషి పంచమి, ఉండ్రాళ్ల తద్దె, పితృదేవతల ఉత్తమ గతులు కల్పించే మహాలయ పక్షం.. ఇలా ఎన్నో పండుగలు, విశిష్ట కార్యక్రమాలకు నెలవు ఈ మాసం. దేవతామూర్తులకు, పితృదేవతల పూజలకు ఉత్కృష్టమైనది భాద్రపదం. చాంద్రమానం ప్రకారం భాద్రపదం 6వ మాసం. భాద్రపదమాసంలోని శుక్లపక్షం(మొదటి 15 రోజులు) దేవతా పూజలకు పీత్రిపాత్రం కాగా కృష్ణ పక్షం పితృదేవతల ఆరాధనకు అత్యంత ప్రీతికరమైన కాలంగా పురాణాలు చెబుతున్నాయి. ఈ మాసంలో ఒంటి పూట భోజనం చేస్తే చాలా మంచిదని, ఆరోగ్యం, ధన సమృద్ధి ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం. మాసం ప్రారంభమైన నేపథ్యంలో ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

- వికారాబాద్(ఫీచర్స్)



వినాయకచవితి

భాద్రపద మాసంలో వచ్చే పండుగలలో అన్నింటికన్నా ప్రధానమైనదిగా వినాయచవితిని పేర్కొనవచ్చు. ఈ రోజునే ఆదిదేవుడైన వినాయకుడి ఆవిర్భావం జరిగిందని పురాణాలు చెబుతున్నాయి. ఏపూజ అయినా, వ్రతమైనా, ఏపని ప్రారంభించాలన్నా ముందుగా వినాయకుడిని పూజించడం సంప్రదాయం. భక్తితో గణపతిని ప్రతిష్ఠించి గరికతో పాటు 21పత్రాలతో స్వామి వారిని పూజించి, ఉండ్రాళ్ల పాయసాన్ని, కుడుములను నైవేద్యంగా సమర్పించడంతో శుభం జరుగుతుందని చెబుతారు.

ఉండ్రాళ్ల తద్దె..

భాద్రపద బహుళ తదియను ఉండ్రాళ్ల తదియగా చెబుతారు. ఇది ప్రధానంగా అవివాహిత స్త్రీలు జరుపుకునే పండుగ. ముఖ్యంగా కన్యలు ఈ రోజున గౌరీ మాతను పూజించి ఉండ్రాళ్ల పాయసాన్ని నైవేద్యంగా సమర్పిస్తే మంచి భర్త దొరుకుతాడని, స్త్రీలకు ఐదవతనం వృద్ధి చెందుతుందని హిందూ శాస్త్రాలు చెబుతున్నాయి.

మహాలయ వృక్షం

భాద్రపద పౌర్ణిమతో మహాలయ వృక్షం ఆరంభం అవుతుంది. ఆ రోజుతో మొదలై అమావాస్య వరకు గల 15 రోజుల కాలాన్ని పితృపక్షం అంటారు. ఈ మధ్య కాలంలో మృతులైన పితృలు, పూర్వీకులకు తర్పణాలు సమర్పిస్తారు. శ్రాద్ధ విధులను, పిండ ప్రధానం వంటివి నిర్వహిస్తారు. ఈ మాసంలోపై కార్యక్రమాలు నిర్వ హించడం వల్ల గయలో శ్రాద్ధ విధులు నిర్వహించినంత ఫలం లభిస్తుందట.

అనంత చతుర్ధశి

భాద్రపదమాసంలో వచ్చే శుద్ధ చతుర్ధశిని అనంత పద్మనాభ చతుర్ధశి అంటారు. అనంతుడు మహావిష్ణువుకు గల పేర్లలో ఒకటి. ఈ రోజున శేషతల్పుడిగా నాభికమలముతో శ్రీ మహాలక్ష్మీ సమేతుడైన మహావిష్ణువును పూజిస్తే కోరిన కోరికలు నెరవేరతాయని నమ్మకం.



శుక్ల ఏకాదశి

తొలి ఏకాదశి రోజున పాలసముద్రంలో శేషతల్పంపై శయనించిన శ్రీ మహా విష్ణువు ఈ ఏకాదశి రోజున పక్కకు మరలి పరివర్తనం చెందుతాడు. అందుకే ఈ రోజును పరివర్తన ఏకాదశి అంటారు. అందుకే భాద్రపద శుద్ద ఏకాదశి నాడు కేదారీ లేదా దశావతార వ్రతాన్ని సాంప్రదాయబద్దంగా ఆచరిస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల కరువు, కాటకాలు తొలగిపోతాయి.

రాధాష్టమి..

ఈ మాసంలో వచ్చే అష్టమి శ్రీకృష్ణ పరమాత్ముడికి చాలా విశేషమైనదిగా భావిస్తారు. ఈ రోజును రాధాష్టమి అని పిలుస్తారు. పవిత్రమైన ప్రేమకు చిహ్నంగా చెప్పబడే రాధాకృష్ణులను ఈ రోజున పూజించడం వల్ల సంసార సుఖం లభిస్తుందని, భార్యాభర్తల మధ్య అనురాగం పెరుగుతుందని ఓ నమ్మకం.

వామన జయంతి

ఈ మాసంలో వచ్చే శుక్లద్వాదశి రోజున మహావిష్ణువు దశావతారాల్లో ఒకటైన వామనావతారాన్ని ధరించినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజున వామనుడిని పూజించి నైవేద్యములు సమర్పించి పెరుగును దానం చేయడం చాలా మంచిదట.

ఉమా మహేశ్వర వ్రతం

భాద్రపద పౌర్ణిమ నాడు మహిళలు ఉమామహేశ్వర వ్రతాన్ని ఆచరిస్తారు. భక్తి శ్రద్ధలతో ఈ వ్రతాన్ని ఆచరించే వారికి సుఖ, శాంతులతో పాటు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులు గట్టిగా విశ్వసిస్తారు.



కృష్ణ పక్ష ఏకాదశి

దీనినే అజ ఏకాదశి, ధర్మ ప్రభ ఏకాదశి అని కూడా అంటారు. పూర్వం గౌతమ మహర్షి చెప్పినట్లుగా ఈ దినాన వ్రతాన్ని ఆచరించిన హరిశ్చంద్రుడు రాజ్యాన్ని, భార్య కుమారులను తిరిగి పొందినట్లుగా పురాణ కథనం. ఈ ఏకాదశి రోజున వ్రతాన్ని ఆచరించడంలో పాటు నూనెగింజలు దానం చేయడం చాలా శ్రేష్టమట.



సమస్యల తిష్ఠ

- విద్యారంగంలో ప్రతిగికి నోచుకొని ఆమనగల్లు
- ప్రతిపాదనలకే పరిమితమైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు
- 17 ఏళ్లుగా సొంత భవనానికి నొచుకొని వైనం
- వసతి గృహాలలో వెంటాడుతున్న సమస్యలు
- చొరవ చూపని నేతలు ● ఇబ్బంది పడుతున్న విద్యార్థులు



అసంపూర్తిగా నిలిచిన కళాశాల భవన నిర్మాణం

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణం విద్యారంగంలో పూర్తిగా వెనుకబడి పాఠశాల, కళాశాలలు సమస్యల తిష్ట వేశాయి. నాలుగు మండలాలకు కూడలిగా, రాష్ట్ర రాజదానికి చేరువలో ఉన్న ఆమనగల్లులో విద్యారంగం అభివృద్ధి విషయంలో ఎవరు చొరవ తీసుకోడం లేదు. ఉన్నత విద్య సదుపాయం అందుబాటులో లేక పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న విద్యాలయాలలో కూడ అనేక సమస్యలు నెలకొని విద్యార్థుల చదువులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. విద్యారంగం అభివృద్ధికి, పేద విద్యార్థుల ఉన్నతికి పెద్ద పీట వేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంటున్న అందుకనుగుణంగా చర్యలు చేపట్టడం లేదనడానికి ఆమనగల్లు పట్టణం నిదర్శంగా నిలిచింది. ఆమనగల్లు పట్టణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కలగానే మిగిలింది. నేతల హామీలకే పరిమితమైంది. డిగ్రీ కళాశాల ఏర్పాటు గురించి రెండు దశాబ్దాలుగా స్థాణికులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థి సంఘాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్న స్పందన లేదు. ఆమనగల్లులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటైతే ఆమనగల్లు, మాడ్గుల, కడ్తాల్, తలకొండపల్లి మండలాల పరిధిలోని పేద విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. కాగా కళాశాల అందుబాటులో లేని కారణంగా చాలా మంది పేద విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలో చదివే స్థామత లేక ఇంటర్‌తోనే చదువులు చాలిస్తున్నారు. ఆమనగల్లు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కూడ అసౌకర్యాల నడుమ కొనసాగుతుంది. 2001లో మంజూరైన కళాశాలకు సొంత భవనం లేదు. కళాశాల భవనం నిర్మాణం విషయంలో అధికారుల, ప్రజాపత్రినిధుల నిర్లక్ష్యం విమర్శలకు తావిస్తుంది. ఆమనగల్లు జిల్లా పరిషత్ బస్టాండ్ ఉన్నత పాఠశాలకు సొంత భవనం లేక శిథిలావస్థకు చేరిన పాత ఆసుపత్రి భవనంలో కొనసాగుతుంది. ఆమనగల్లు బాలుర ఉన్నత పాఠశాలలో కూడా గదులు కొరత తీవ్రంగా ఉంది. ఇంగ్లీష్, తెలుగు మీడియం కొనసాగుతున్న ఈ పాఠశాలలో గదుల కొరతతో పలు తరగతులను చెట్ల కింద, వరండాలలో నిర్వహిస్తున్నారు. మరుగుదొడ్లు, మూత్రశాలలు నీటివసతి లేక నిరూపయోగంగా మారాయి. ఎస్సీ కాలనీలో ఉన్న బాలి కల ప్రాథమిక పాఠశాలలో కూడా అనేక సమస్యలతో కొనసాగుతుంది. గతేడాది ప్రారంభించిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు సొంత భవనం లేక అద్దె భవనంలో కొనసాగుతుంది. సరైన గదులు, వసతులు నీటి సమస్యతో విద్యార్థినులు వేదనకు లోనవుతున్నారు. సొంత భవనం నిర్మాణానికి స్థలం కేటాయించినట్లు అధికారులు పేర్కొంటున్న భవనం నిర్మాణం దిశగా ఎవరు చొరవ చూపడం లేదు. గిరిజన పోస్టమెట్రిక్ కళాశాల వసతి గృహం మంజూరైన భవన సమస్యతో నేటికి ప్రారంభించలేదు. పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహం శిథిలావస్థకు చేరడంతో అద్దె భవనంలోకి మార్చారు. ఎస్సీ,ఎస్టీ వసతి గృహాలలో కూడ అనేక సమస్యలు వెంటాడుతున్నాయి. కస్తూర్బా పాఠశాలకు ప్రహరీ లేదు. అక్కడ నీటి సమస్య, గదుల కొరత కూడ ఉంది. ఇప్పటికైన అధికారులు, ప్రజా ప్రతినిధుల చొరవ తీసుకొని ఆమనగల్లును విద్యా రంగం లో అభివృద్ధి చేసి విద్యారంగ సమస్యలను పరిష్క రించాల్సిన అవసరం ఎంతైన ఉంది.



శిథిలావస్థలో బీసీ వసతి గృహ భవనం



సమస్యలు పరిష్కరించాలి

ఆమనగల్లులో విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకోవాలి. డిగ్రీకళాశాలను ఏర్పా టు చేసి, జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలి. పాఠశాలలు, వగతి గృహాలలో మౌళిక వసతులుకల్పించి విద్యార్థుల ఇబ్బందులు తీర్చాలి.

- నేనావత్ సురేశ్ నాయక్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు



ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాం

ఆమనగల్లు పట్టణంలో నెలకొన్న విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి తెస్తున్నాం. జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి దశాబ్ద కాలంగా ఎన్నో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాం. ఇటీవల సైతం భవన నిర్మాణ ఆవశ్యకత గురించి కలెక్టర్‌కు నివేదించాం.

- కండె హరిప్రసాద్, జడ్పీటీసీ, ఆమనగల్లు

మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?

మెంటల్ ఎబిలిటీ


1. ఒక కోడ్ భాషలో PEACEను FEDIUగా రాశారు. అదే కోడ్‌లో FAITH ను ఎలా రాస్తారు?
ఎ) IVLEK బి) KLEVI
సి) EIKLK డి) ఏదీకాదు
2. ఒక కోడ్‌లో GENIUSను TVJOFHగా రాశారు. అదే కోడ్‌లో NATUREను ఎలా రాస్తారు?
ఎ) OBUSVF బి) FSVUBO
సి) UBOVFS డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో GOODను 76గా రాశారు. అదే కోడ్‌లో HEARను ఎలా రాస్తారు?
ఎ) 67 బి) 58 సి) 49 డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో STUDENTను FPWDRRRగా రాశారు. అదే కోడ్‌లో TEACHERను ఎలా రాస్తారు?
ఎ) XCUGISC బి) SCXCUGI
సి) IGUCSCX డి) ఏదీకాదు

(5 - 7) ఒక కోడ్ భాషలో
nic sac tic అంటే all are good
sac mic mec అంటే good luck people
tic mec rac అంటే all people nice
పై కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.

5. sac నకు సరైన కోడ్?
ఎ) good బి) luck సి) are డి) ఏదీకాదు
6. rac నకు సరైన కోడ్?
ఎ) luck బి) nice సి) all డి) people
7. mec నకు సరైన కోడ్?
ఎ) all బి)good సి)people డి) luck
8. 10, 5.5, 6.5, 15, 64, ------
ఎ) 520 బి) 256 సి) 128 డి) 156
9. 600, 120, 30, 10, 5, ------
ఎ) 6 బి) 8 సి) 4 డి) 5
10. 68, 14, 85, 13, 93, 12, 89, ----
ఎ) 15 బి) 16 సి) 17 డి) 18
11. 5, 6, 11, 17, 28, 45, ------
ఎ) 73 బి) 75 సి) 78 డి) 81

(12 - 14) భిన్నమైన దానిని తెలపండి?

12. ఎ) LOP బి) KPO సి) TGW డి) IRM
13. ఎ) 347 బి) 819 సి) 628 డి) 529
14. ఎ) రాగి బి) తగరం సి) తుత్తినాగం డి) జింక్
15. FAME : GOCH :: KING : --------
ఎ) IPKM బి) IKMP సి) PMKI డి) ఏదీకాదు
16. గడియారంలో సమయం గం7.30నిలు అయింది. నిమిషాల ముల్లు ఈశాన్యాన్ని చూపిస్తోంది అనుకొంటే గంటల ముల్లు ఏ దిక్కును సూచిస్తుంది?
ఎ) పడమర బి) దక్షిణం సి) ఉత్తరం డి) తూర్పు
17. విజయ్ కాలేజీకి వెళ్లాలనుకొన్నాడు. అతను తన ఇంటి నుంచి బయలుదేరాడు. అతని ఇల్లు తూర్పున ఉంది. ఆ రోడ్డు కూడలికి వచ్చిన తరవాత ఎడమవైపున ఆడిటోరియం ఉంది. అతని ఇంటికి ఎదురు రోడ్డులో బ్యాంక్ ఉంది. అయితే కాలేజ్ ఏ దిశలో ఉంది?
ఎ) దక్షిణం బి) ఉత్తరం సి) పడమర డి) తూర్పు
18. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?



ఎ) 260 బి) 220 సి) 280 డి) 240
19. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్యని తెలపండి?

L_8	N_4	M_{80}
M_4	L_3	N_{25}
N_6	M_8	?


ఎ) L_{100} బి) N_{80} సి) M_{60} డి) L_{120}



Panditi Meenakshi Pavan
Senior Faculty


Competitive Exams Special

20. ప్రశ్నార్థకం గుర్తుగల స్థానంలో వచ్చే సంఖ్య?



ఎ) 172 బి) 186 సి) 144 డి) 196
21. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా చెబుతున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్తకు కుమార్తె కొడుకు'. అయితే ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు ఏమవుతాడు?
ఎ) మేనమామ బి) మేల్లుడు
సి) అల్లుడు డి) సోదరుడు
22. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అవినాష్ ఇలా చెబుతున్నారు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కుమారుడి సోదరి భర్త భార్యకు ఏకైక సోదరుడు.' అయితే ఫొటో లోని వ్యక్తికి అవినాష్ ఏమవుతాడు?
ఎ) అల్లుడు బి) సోదరుడు సి) తండ్రి డి) కుమారుడు
23. AA, BE, FI, OO, -------------
ఎ) EU బి) EV సి)FU డి) FV
24. AZ, CX, FT, JN, --------------
ఎ) DE బి) OF సి) FO డి)EP
25. TE, SF, QI, NN, ----------
ఎ) JU బి) KU సి) IV డి) TV
26. a - c - cbc - b - ca - cbab - a -
ఎ) babacac బి) baaabcc
సి) ababacc డి) ఏదీకాదు
27. aab - dab - cdabc - d - bc - d
ఎ) abcdc బి) bcdcd సి) cbcad డి) ఏదీకాదు
28. వికాస్ దక్షిణానికి 7మీ. నడిచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 9 మీటర్లు నడిచాడు. చివరకు మరల కుడివైపునకు తిరిగి 5మీ. నడిచాడు. అయితే ఇప్పుడు వికాస్ బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ నైరుతి బి) 15 మీ వాయవ్యం
సి) 15 మీ ఆగ్నేయం డి) 15 మీ ఈశాన్యం
29. ఒక వరసలో అనిల్ కుడివైపునుంచి 24వ స్థానంలోను, ఎడమవైపునుంచి 17వ స్థానంలోను ఉన్నాడు. అదే వరసలో సునీల్ ఎడమవైపు నుంచి 26వ స్థానంలో ఉంటే కుడి వైపు నుంచి సునీల్ స్థానమెంత?
ఎ) 15 బి) 18 సి) 16 డి) 19
30. ఒక వరసలో నిశాంత్ కుడివైపునుంచి 18వ స్థానంలోను, ఎడమవైపు నుంచి 13వ స్థానం లోను ఉన్నాడు. అదే వరసలో నిరంజన్ తన కుడివైపునకు 5 స్థానాలు జరిగాడు ప్రస్తుతం అతను ఎడమవైపు నుంచి 22వ స్థానంలో ఉన్నట్లయితే కుడివైపు నుంచి నిరంజన్ మొదటి స్థానం ఎంత?
ఎ) 16 బి) 14 సి) 18 డి) ఏదీకాదు
31. ఇంటర్వ్యూని నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 10 కంటే 15 నిలు ముందుగా వచ్చారు. ఈ మేనేజింగ్ డైరెక్టర్, ఛైర్మన్ కంటే 30 నిలు ముందుగా వచ్చారు. ఛైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 45నిలు ముందు వచ్చారు. అయితే ఆయన ఏ సమయంలో ఇంటర్వ్యూ నిర్వహించదలచారు?
ఎ) గం. 11.00ని. బి) గం. 11.02ని.
సి) గం. 11.15 ని. డి) గం. 11.30ని.
32. అజయ్‌కు అతని తల్లిదండుల పెళ్లి రోజు నవంబరు 11, 15ల మధ్య అని గుర్తు. అతని సోదరి ఆర్తికి నవంబరు 13, 17ల మధ్య అని గుర్తు. అయితే వారి తల్లి దండ్రుల పెళ్లి రోజు ఎప్పుడు?
ఎ) నవంబరు 15 బి) నవంబరు 13
సి) నవంబరు 14 డి) ఏదీకాదు
33. (36 X 1/4) of 4 ÷ 6 x 2 - 8+6ను సూక్ష్మీకరించండి?
ఎ) 36 బి) 10 సి) 42 డి) ఏదీకాదు
34. P అంటే ÷, Q అంటే x, R అంటే -, S అంటే + అయితే 36P4Q5R8S4 విలువ ఎంత?
ఎ) 41 బి) 39 సి) 45 డి) ఏదీకాదు
35. కింది వానిలో సరైన దానిని తెలపండి
ఎ) 18 ÷ 3 X 4 - 5 + 3 = 20
బి) 25 ÷ 5X 3 - 6 + 4 = 15
సి) 35 ÷ 7X 6 - 4 + 7 = 33 డి) ఏదీకాదు
36. SHIPCYS పదంలోని అక్షరాల స్థానాలను మార్చగా ఒక పాఠ్యాంశం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి అక్షరం ఏమిటి?
ఎ) H బి) P సి) I డి) ఏదీకాదు
37. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్య ఏర్పడే పదాన్ని తెలపండి?
1. Mango 2. Music 3. Margin
4. Marble 5. Medium
ఎ) Music బి) Mango సి) Medium డి) Margin
38. ఈ రోజు నవంబరు 29 ఆదివారం. ఇది లీపు సంవత్సరమైతే మూడేళ్ల క్రితం నవంబరు 29 ఏ వారమవుతుంది?
ఎ) బుధవారం బి) గురువారం
సి) మంగళవారం డి) ఏదీకాదు
39. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల ఏది?
ఎ) నవంబరు బి) డిసెంబరు
సి) జనవరి డి) ఏదీకాదు
40. గడియారంలో సమయం గం.2.30 నిలు అయితే గంటల ముల్లు, నిముషాల ముల్లు మధ్య కోణమెంత?
ఎ) 100^0 బి) 90^0 సి) 105^0 డి) ఏదీకాదు

(41-45)



పై రేఖాచిత్రంలో దీర్ఘచతురస్రం భారతీయులను, వృత్తం సైనికులను, త్రిభుజం పురుషులను సూచిస్తుంది. పై రేఖాచిత్రం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

41. భారతీయులైన పురుషులను సూచించే అక్షరం?
ఎ) C బి) G సి) F డి) ఏదీకాదు
42. భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) E డి) ఏదీకాదు
43. పురుషులైన భారతీయ సైనికులను సూచించే అక్షరం?
ఎ) C బి) F సి) D డి) ఏదీకాదు
44. భారతీయులను సూచించే అక్షరం?
ఎ) F బి) B సి) A డి) ఏదీకాదు
45. కేవలం సైనికులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) E డి) ఏదీకాదు
46. అద్దంలో చూసినపుడు సమయం గం.4.20 నిలు. అయితే అసలు సమయం?
ఎ) గం.7.30ని బి) గం7.40ని
సి) గం.8.40ని డి) ఏదీకాదు

సమాధానాలు

1) ఎ	8) ఎ	15) ఎ	23) ఎ	31) ఎ	39) బి
2) బి	9) డి	16) డి	24) బి	32) సి	40) సి
3) ఎ	10) సి	17) బి	25) ఎ	33) బి	41) సి
4) సి	11) ఎ	18) బి	26) బి	34) ఎ	42) బి
5) ఎ	12) సి	19) ఎ	27) సి	35) సి	43) ఎ
6) బి	13) డి	20) సి	28) సి	36) బి	44) బి
7) సి	14) సి	21) బి	29) ఎ	37) డి	45) సి
		22) డి	30) బి	38) ఎ	46) బి

JOBS ఉద్యోగాలు

బిహెచ్ఇఎల్

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్(బిహెచ్ఇఎల్)- టెక్నీషియన్ అప్రెంటిస్‌ల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 310
అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
క్యాంపస్: బిహెచ్ఇఎల్, ఇడిఎన్, బెంగళూరు
విభాగాలు: ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్ సైన్స్/ సివిల్/ మెకట్రానిక్ ఇంజనీరింగ్
అర్హత: 2015 జనవరి 1 నాటికి సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: ఆగస్టు 1 నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఇంటర్వ్యూలు ప్రారంభమయ్యాయి.
ఇంటర్వ్యూలు పూర్తయ్యే తేదీ: ఆగస్టు 31
వేదిక: Bharath Heavy Electricals Limited, Electronics Division, Mysuru Road, Bengaluru - 560026
వెబ్‌సైట్: www. bheledn.com
www.bheldn.com

ఐఐటి మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)- జూనియర్ టెక్నీషియన్ కేడర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: రిజిస్ట్రార్ 1, సిస్టమ్స్ ఇంజనీర్ 1, సెక్యూరిటీ ఆఫీసర్ 1, జూనియర్ ఇంజనీర్ 3, స్టాఫ్ నర్స్ 4, జూనియర్ టెక్నీషియన్ 12, జూనియర్ అసిస్టెంట్ 10
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో ఎంఇ/ ఎంటెక్(కంప్యూటర్ సైన్స్) + ఎనిమిదేళ్ల అనుభవం ఉండాలి లేదా 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ(కంప్యూటర్ సైన్స్) + పదేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 27 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రిటెన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: The Assistant Registrar, Recruitment Section, Admin. Building(First Floor), IIT Madras, Chennai - 600036
వెబ్‌సైట్: www.recruit.iitm.ac.in

డిఆర్‌డిఒ

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ)- జూనియర్ రీసెర్చ్ ఫెలోల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 11
అర్హత: ఫస్ట్ క్లాస్ మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ ఇన్ సైకాలజీ ఉత్తీర్ణత + నెట్ అర్హత పొంది ఉండాలి.
వయసు: 28 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: మొదటి రెండేళ్లు నెలకు రూ.25,000 మూడో ఏడాది నెలకు రూ.28,000 ఇస్తారు. హెచ్ఆర్ఏ + మెడికల్ ఫెసిలిటీస్ తోపాటు కంటింజెన్సీ గ్రాంట్ కింద ఏడాదికి రూ.15000 ఇస్తారు.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తుతోపాటు రూ.10ల ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను జతచేసి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
చిరునామా: Director DIPR, Lucknow Road, Timarpur, Delhi - 110054

గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?

ఆదేశిక సూత్రాలు

1. **ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశం నుంచి స్వీకరించారు?**
ఎ) ఐర్లాండ్ బి) అమెరికా సి) బ్రిటన్ డి) రష్యా
2. **ఆదేశిక సూత్రాల ముఖ్య లక్ష్యం?**
ఎ) సామ్యవాద వ్యవస్థను ఏర్పాటు చేయడం
బి) సంక్షేమ రాజ్యస్థాపన(లేదా) శ్రేయోరాజ్య స్థాపన
సి) పెట్టుబడిదారి వ్యవస్థను రూపొందించడం
డి) కమ్యూనిస్ట్ వ్యవస్థను రూపొందించడం
3. **ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ ఏ దేశం నుంచి స్వీకరించింది?**
ఎ) రోమ్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) రష్యా
4. **ఆదేశిక సూత్రాలను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?**
ఎ) రెండో భాగం 5 నుంచి 11 ఆర్టికల్ వరకు
బి) మూడో భాగం 12 నుంచి 35 ఆర్టికల్ వరకు
సి) నాలుగో భాగం 36 నుంచి 51 ఆర్టికల్ వరకు
డి) 4(ఎ) భాగం, 51(ఎ) ఆర్టికల్
5. **ప్రభుత్వ విధానాలను రూపొందించడం, వాటిని అమలులో వేటిని ప్రాథమికాలుగా భావిస్తారు?**
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
6. **ఆదేశిక సూత్రాలకు చట్ట సంరక్షణ లేదు, వీటిని కోర్టుల ద్వారా అమలు పరచడానికి వీలు లేదు అని తెలిపే అధికరణం?**
ఎ) 36వ బి) 37వ సి) 38వ డి) 39వ
7. **మన రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు వేటి ప్రభావ ఫలితం?**
ఎ) సామ్యవాద భావాలు బి) ప్రాథమిక హక్కులు
సి) ప్రాథమిక విధులు డి) పైవన్నీ
8. **మన రాజ్యాంగ పీఠికలో 'సామ్యవాద' అనే పదాన్ని ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?**
ఎ) 1956, 7వ రాజ్యాంగ సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
9. **సామ్యవాదాన్ని అమలుచేయడానికి రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలు?**
ఎ) విధివిధానాలు బి) ప్రాథమిక విధులు
సి) ప్రాథమిక హక్కులు డి) ఆదేశిక సూత్రాలు
10. **ఆదేశిక సూత్రాలను ఏ ప్రభుత్వమైనా విస్మరిస్తే వారు ఎన్నికల కాలంలో ప్రజల ముందు జవాబుదారిగా నిలవాల్సి ఉంటుందని వ్యాఖ్యానించింది?**
ఎ) గాంధీ బి) నెహ్రూ సి) పటేల్
డి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
11. **ఆదేశిక సూత్రాలు రాజ్యాంగ ప్రవేశికలో ఉదహరించిన ఆశయాలను పోలి ఉంటాయని అన్నది?**
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) బి.ఎన్.రావు
సి) ఎన్.గోపాలస్వామి డి) గాంధీజీ
12. **ఆదేశిక సూత్రాలు శాసన వ్యవస్థకు కరదీపం వంటిదని పేర్కొనది?**
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బి) ఎన్.గోపాలస్వామి
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
13. **ఆదేశిక సూత్రాలను వాస్తవమైన మానసిక ప్రవృత్తుల చెత్తకుండీ అని ఎవరు అన్నారు?**
ఎ) ఎం.సి.సెతల్వాడ్ బి) కె.ఎం.మున్షీ
సి) ఎం.సి.చాగ్లా
డి) ఎన్.గోపాలస్వామి అయ్యంగార్
14. **భారత ప్రభుత్వం నిర్దేశిక నియమాలను నిజాయతీగా అమలుచేస్తే భారతదేశం ఒక భూతల స్వర్గం అవుతుందని పేర్కొనది?**
ఎ) గాంధీ బి) ఎం.సి.చాగ్లా
సి) అంబేద్కర్ డి) ఎం.సి.సెతల్వాడ్
15. **బలహీనవర్గాల విద్య, ఆర్థిక స్థితిగతులు మెరుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపే నిబంధన?**
ఎ) 44వ బి) 45వ సి) 46వ డి) 47వ
16. **ఆదేశిక సూత్రాల్లో ఏ అధికరణం గ్రామపంచాయతీల ఏర్పాటును సూచిస్తుంది?**
ఎ) 40 బి) 41 సి) 42 డి) 43
17. **స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి అని ఏ అధికరణం తెలుపుతుంది?**
ఎ) 38 బి) 39 సి) 39(డి) డి) 39(ఇ)
18. **రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు ఏ రాష్ట్రానికి వర్తించవు?**
ఎ)జమ్మూకశ్మీర్ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) సిక్కిం డి) అస్సోం
19. **గోవధను నిషేధించిన రాష్ట్రాలు?**
ఎ) ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
సి) తమిళనాడు, జమ్మూకశ్మీర్
డి) మహారాష్ట్ర, తెలంగాణ
20. **గోవధ నిషేధాన్ని తెలిపే ఆర్టికల్?**
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

21. **మత్తుమందులు, మత్తు పానీయాలను నిషేధించి ప్రజారోగ్యాన్ని సంరక్షించాలి అని తెలిపే అధికరణం?**
ఎ) 39వ బి) 47వ సి) 48వ డి) 50వ
22. **సంపూర్ణ మద్యపాన నిషేధం అమల్లో ఉన్న రాష్ట్రం?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తెలంగాణ డి) గుజరాత్
23. **ఒకే శిక్షాస్మృతి అమల్లో ఉన్న రాష్ట్రం?**
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కేరళ సి) గోవా డి) తెలంగాణ
24. **కార్మికులకు కనీస వేతనం, కనీస పనిగంటలు కల్పించాలని తెలిపే అధికరణం?**
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
25. **మహిళలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలని తెలిపే అధికరణం?**
ఎ) 42వ బి) 43వ సి) 44వ డి) 45వ
26. **దేశంలోని పౌరులందరికీ ఒకే శిక్షాస్మృతిని అమలు చేయాలని తెలిపే అధికరణం?**
ఎ) 40వ బి) 44వ సి) 50వ డి) ఏదీకాదు
27. **ఆరేళ్లలోపు బాలబాలికలకు అందించే బాలబడి విద్యను ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 45వ అధికరణంలో చేర్చారు?**
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
28. **చారిత్రక కట్టడాలను, ప్రదేశాలను సంరక్షించాలని, జాతీయ వస్తువులను పరిరక్షించాలని ఏ అధికరణం తెలుపుతుంది?**
ఎ) 48వ బి) 49వ సి) 50వ డి) 51వ
29. **ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఆదేశిక సూత్రాల్లో అదనపు సూత్రాలను చేర్చారు?**
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
30. **యువతీయువకులు, బాలబాలికలు దురలవాట్లకు లోనుకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపే నిబంధన?**
ఎ) 39(ఎ) బి) 39(ఇ) సి) 39(ఎఫ్) డి) 39వ
31. **రాజ్యాంగంలో ఏ అధికరణం నిరుద్యోగ భృతిని కల్పించాలని తెలుపుతుంది?**
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
32. **వృద్ధాప్య పెన్షన్ ఏ అధికరణం ప్రకారం కల్పించాలి?**
ఎ) 40వ బి) 41వ సి) 42వ డి) 43వ
33. **ఆంధ్రప్రదేశ్‌లో వృద్ధాప్య పెన్షన్‌ను కల్పించిన మొదటి ముఖ్యమంత్రి?**
ఎ) కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బి) నీలం సంజీవరెడ్డి
సి) వై.ఎస్.రాజశేఖరరెడ్డి డి) ఎన్.టి.రామారావు
34. **ఆదేశిక సూత్రాలకు సంబంధించి ఆర్టికల్ 41లో లేనిది?**
ఎ) ఆశ్రయ హక్కు బి) పని హక్కు
సి) విద్య హక్కు
డి) ప్రభుత్వ సహాయ హక్కు
35. **ప్రపంచ శాంతికి కృషి చేయడం, అంతర్జాతీయ శాంతిభద్రతలను పెంపొందించుకోవాలని తెలిపే అధికరణం?**
ఎ) 50వ బి) 51వ సి) 51(ఎ) డి) ఏదీకాదు
36. **పేదలకు ఉచిత న్యాయసహాయం గురించి తెలిపే అధికరణం?**
ఎ) 38వ బి) 39వ సి) 39(ఎ) డి) 43(ఎ)
37. **యుపిఎ ప్రభుత్వం ఏ అధికరణం ప్రకారం 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని కల్పించింది?**
ఎ) 41వ బి) 42వ సి) 43వ డి) 44వ
38. **వెట్టిచాకిరి నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?**
ఎ) 1973 బి) 1974 సి) 1975 డి) 1976
39. **నిరుద్యోగ భృతిని అందిస్తున్న రాష్ట్రాలు?**
ఎ) పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్
బి) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ
సి) కర్ణాటక, తమిళనాడు డి) మహారాష్ట్ర, బీహార్
40. **ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వికలాంగులకు ఎంత పెన్షన్ ఇస్తున్నారు?**
ఎ) రూ.500 బి) రూ.1000
సి) రూ.1200 డి) రూ.1500
41. **వికలాంగులకు భృతిని కల్పిస్తున్న రాష్ట్రాలు?**
ఎ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, సిక్కిం
బి) మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, హర్యాన
సి) గోవా, కేరళ, నాగాలాండ్ డి) పైవన్నీ
42. **నిర్దేశిక నియమాలు రాజ్యాంగానికి ప్రాణవాయువు వంటిది అని అన్న దౌత్యవేత్త, న్యాయకోవిదుడు ఎవరు?**
ఎ) ఎల్.ఎం.సింఘ్వి బి) కె.టి.షా
సి) ఎం.సి.సెతల్వాడ్ డి) ఎవరూ కాదు
43. **ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఆదేశిక సూత్రాలకు ప్రాథమిక హక్కుల కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు?**
ఎ) 1956, 7వ రాజ్యాంగం సవరణ
బి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
సి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
44. **యాజమాన్యంలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపే అధికరణం?**
ఎ) 39వ బి) 39(ఎ) సి) 43(ఎ) డి) 48(ఎ)
45. **ఆదేశిక సూత్రాలను మూడు రకాలుగా వర్గీకరించిన పరిపాలన శాస్త్రవేత్త?**
ఎ) ఎం.పి.శర్మ బి) జి.ఎన్.జోషి
సి) ఎ, బి డి) ఎవరూ కాదు
46. **అడవులు, అటవీ జంతువుల సంరక్షణకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని తెలిపే అధికరణం?**
ఎ) 39(ఎ) బి) 43(ఎ) సి) 48(ఎ) డి) 50
47. **వ్యవసాయం, పశుగణాభివృద్ధిని శాస్త్రీయ పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని తెలిపే అధికరణం?**
ఎ) 48వ బి) 48(ఎ)వ సి) 49వ డి) 50వ
48. **కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పౌరులకు పౌష్టికాహారం అందించాలని ఏ అధికరణం తెలుపుతుంది?**
ఎ) 46వ బి) 47వ సి) 48వ డి) 49వ

సమాధానాలు

1) ఎ	8) బి	15) సి
2) బి	9) డి	16) ఎ
3) సి	10) డి	17) సి
4) సి	11) ఎ	18) ఎ
5) సి	12) సి	19) ఎ
6) బి	13) డి	20) సి
7) ఎ	14) బి	21) బి

22) డి	31) బి	40) డి
23) సి	32) బి	41) ఎ
24) సి	33) డి	42) ఎ
25) ఎ	34) ఎ	43) బి
26) బి	35) బి	44) సి
27) డి	36) సి	45) సి
28) బి	37) ఎ	46) సి
29) ఎ	38) సి	47) ఎ
30) సి	39) ఎ	48) బి

అడ్మిషన్స్

బిఐఆర్ఇడి

హైదరాబాద్ రాజేంద్ర నగర్‌లోని బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ అండ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బిఐఆర్ఇడి)- గ్రామీణ యువకుల కోసం ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.
శిక్షణాంశాలు: మొబైల్ సర్వీసింగ్/ యంయస్ ఆఫీస్/ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్ / ఎలక్ట్రీషియన్ & వ్యవసాయ పంపుసెట్ రిపెయిర్
అర్హత: శిక్షణాంశాన్ని అనుసరించి పదోతరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 19 నుంచి 30ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపికైన అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తారు.
శిక్షణ కార్యక్రమాల తేదీలు: సెప్టెంబరు 13 నుంచి నవంబరు 7 వరకు
ప్రస్తుతం చదువు కొనసాగిస్తున్నవారు, బిఇడి/ ఇంజనీరింగ్/ ఎంబిఏ/ ఎంసిఏ పూర్తిచేసినవారు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దరఖాస్తుకు అనర్హులు.
వెబ్‌సైట్: www.bired.org

ఉద్యోగాలు

ఐటిబిపిఎఫ్

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపిఎఫ్)- సబ్ ఇన్‌స్పెక్టర్ (ఓవర్‌సీర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21(పురుషులకు 18, మహిళలకు 3 పోస్టులు కేటాయించారు)
వయసు: సెప్టెంబరు 22 నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: మెట్రిక్యులేషన్ + డిప్లొమా(సివిల్) ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: రిక్రూట్‌మెంట్ టెస్ట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.itbpolice.nic.in

పారదీప్ పోర్ట్ ట్రస్ట్

పారదీప్ పోర్ట్ ట్రస్ట్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఖాళీలు: 8
పోస్టులు: చీఫ్ మేనేజర్ 4, సీనియర్ మేనేజర్ 2, మేనేజర్ 2
విభాగాలు: ఇన్ఫర్మేషన్/ కమ్యూనికేషన్ & ట్రేడ్ ఫెసిలిటేట్/ఎన్విరాన్‌మెంట్ & సేఫ్టీ/ బిజినెస్ డెవలప్‌మెంట్ & ట్రేడ్ ప్రమోషన్/ కార్పొరేట్ రిలేషన్ & కమ్యూనికేషన్స్
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19
చిరునామా: Secretary, Paradip port Trust, Administrative Building, Paradip - 754142, Jagatsinghpur Dt, Odisha
వెబ్‌సైట్: www.paradipport.gov.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సూక్తి

మనకోసం చేసే పని
మనతోనే
అంతరించిపోతుంది.
పరుల కోసం చేసేది
శాశ్వతంగా నిలుస్తుంది.


జంబ్లింగ్ వర్డ్స్

1. LMIK ▸ ....
2. DYUT ▸ ....
3. ALTS ▸ ....
4 RCKO ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

ఔనా!

2007లో ఓ గూఢచర్యం కేసులో 14 ఉడతలను ఇరాన్ పోలీసులు అరెస్టు చేశారు.



పాండాలకు ఓ ఆసుపత్రి



నలుపు, తెలుపు రంగుల్లో ముద్దుగా కనిపించే పాండాలంటే.. చాలామందికి ఇష్టం. పాండాలను అంతరించిపోతున్న జాతులలో ఒకటిగా గుర్తించారు. వీటిని పరిరక్షించడానికి పర్యావరణవేత్తలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్నో చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే 'చైనా కన్జర్వేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ది గెయింట్ పాండా (సీసీఆర్‌సీజీపీ) పనిచేస్తుంది. రోజు రోజుకీ తగ్గిపోతున్న పాండాల సంఖ్యను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో చైనా ప్రభుత్వం 'డుజియాంగ్యాన్' నగరంలో పాండాల కోసమే ప్రత్యేకంగా ఓ ఆసుపత్రిని 2012లో ప్రారంభించింది. ఇది ప్రపంచంలోనే తొలి పాండా ఆసుపత్రి.

జలుబు చేసినా.. జ్వరం వచ్చినా.. డాక్టరు దగ్గరకు వెళుతుంటాం. మరి పాండాలకు జబ్బు చేస్తే? అనారోగ్యంతో అవి బాధపడుతుంటే? అందుకే వాటికోసం ప్రత్యేకంగా ఓ ఆసుపత్రి ఉంది. అందులో పాండాలను ఎంతో బాధ్యతగా చూసుకుంటారు. ప్రతి రోజూ హెల్త్ చెకప్‌లు చేస్తారు.. మంచి భోజనాన్ని అందిస్తారు. ఇది పాండాల పునరావాస కేంద్రం కూడా. అంతేకాదు ఇక్కడ పాండాలపై పరిశోధనలు చేస్తారు.

పాండాలపై పరిశోధన చేసిన తొమ్మిదిమంది వైద్యులు ఈ హాస్పిటల్‌లో పని చేస్తున్నారు. ఈ వైద్య బృందం పాండాలకి ఎలాంటి వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. పాండాలు వ్యాధుల భారినా పడితే తక్షణమే వాటికి వైద్యం చేస్తారు. పాండాల సంతతిని అభివృద్ధి చెందేలా ఆసుపత్రి వైద్యులు కృషి చేస్తారు. అత్యున్నత సాంకేతిక వ్యవస్థ ఈ ఆసుపత్రిలో ఉంది. ఇది కేవలం పాండాల ఆరోగ్యాన్ని పరిరక్షించే ఆసుపత్రి మాత్రమే కాదు ఇది పాండాల ఉనికిని కాపాడే సంస్థగా కూడా పనిచేస్తుంది. ఈ ఆసుపత్రిలో మొత్తం 33 పాండాలు ఉన్నాయి. 'పాన్ పాన్' అనే పాండా అన్నింటికన్నా వయసులో పెద్దది. దాని వయసు 33 సంవత్సరాలు. పాండాల కోసం ఈ ఆసుపత్రి చేసిన కృషి వల్లే పాండాల సంఖ్య 17 శాతానికి పెరిగింది.

- పాండాల కోసం క్యారెట్లు, పాలు, కార్న్ బ్రెడ్ వంటి ఆహారపదార్థాల్ని అందిస్తారు.
- మనుషులతో ఎలా ప్రవర్తించాలో పాండాలకు చక్కగా నేర్పుతారు.
- అడవుల్లో ఒంటరిగా సంచరించే పాండాలను, ప్రకృతి వైపరీత్యాల వల్ల కష్టాల్లో పడిన పాండాలను ఆసుపత్రికి తీసుకువచ్చి వాటిని సంరక్షిస్తారు.
- పాండాలకి ఇష్టమైన ఆహారం వెదురు చెట్లని తెలుసు కదా. పాండాల ఆహారం కోసమే ఆసుపత్రి యజమాన్యం వేల వెదురు చెట్లను పెంచుతుంది. పాండాలు హాయిగా అందులో విహరిస్తాయి. చక్కగా ఆడుకుంటాయి.



మీకు తెలుసా

- పాండా బరువు 100 నుంచి 120 కేజీల మధ్యలో ఉంటుంది.
- వీటి సగటు వయస్సు 20 సంవత్సరాలు.
- ఇప్పటి వరకూ 'బసి' అనే పాండా గరిష్ఠంగా 37 సంవత్సరాలు జీవించింది.
- పాండాలు తమ పిల్లలకి పాలిచ్చి పెంచుతాయి.
- ప్రపంచ వ్యాప్తంగా 1,864 పాండాలు మాత్రమే ఉన్నాయి.

పదాలు కనుక్కోండి

F	I	E	L	K	C	U	S	Y	E	N	O	H
N	P	B	C	A	G	Z	Q	T	T	P	F	Y
G	B	N	L	R	Z	I	Q	D	A	I	S	Y
P	O	I	F	G	O	Y	T	E	L	O	I	V
R	L	G	D	I	H	C	R	O	L	J	B	Q
H	E	A	E	L	Q	B	U	G	X	I	B	X
H	Y	W	V	R	O	V	Q	S	Q	Y	L	I
Q	S	F	O	E	A	G	M	P	F	S	Y	Y
U	L	U	S	L	N	N	I	R	Q	N	X	A
M	R	Q	W	X	F	D	I	R	O	A	C	S
L	T	U	L	I	P	N	E	U	A	P	E	T
C	K	V	C	E	X	S	U	R	M	M	X	E
D	A	F	F	O	D	I	L	S	D	M	S	R

ASTER, CROCUS, DAFFODIL, DAISY, GERANIUM, HONEYSUCKLE, LAVENDER, LILAC, LILY, MARIGOLD, ORCHID, PANSY, SUNFLOWER, TULIP, VIOLET

దారి కనుక్కోండి



మీకు తెలుసా?



మీరు చంద్రుడిపైకి వెళితే.. మీరు మీ బరువులో 16.5 శాతమే ఉంటారు.

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

చెప్పగలరా?

మందులో ఉన్నా
కానీ ముందులో లేను
దాతలో ఉన్నా
కానీ పీతలో లేను
రంగులో ఉన్నా
కానీ చెంగులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

1. ష్యభవిత్తు ▸ ....
2. మాణంరాయ ▸ ....
3. వృఅభిద్ధి ▸ ....
4. సంవరంత్స ▸ ....


నవ్వుల్ నవ్వుల్

టీచర్ : కోడి మాంసాహరా? శాకాహారా?
బిట్టు : మాంసాహారికి ఆహారం టీచర్!
టీచర్ : !!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : మందారం
జంతర్‌మంతర్ :
1. భవిష్యత్తు
2. రామాయణం
3. అభివృద్ధి
4. సంవత్సరం
జంబ్లింగ్ వర్డ్స్ :
1. MILK
2. DUTY
3. SALT
4 ROCK

బొమ్మ గీయండి



రంగులు వేయండి



విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00


అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎంఎ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAKSHMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR 10.20,1.30,4.40,7.50,11.00
PVR బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR FORUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX 11.15,1.00,4.10,7.25,10.40
INOX 10.50,12.55,4.00,7.05,10.10
Cinemax AMEERPET 10.10,4.00,7.10,10.20
Cinemax SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL - MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కొంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00
T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
BVK MULTIPLEX L.B.NAGAR 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
Cinemax AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
Cinemax SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis ATTAPUR అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కొంపల్లి - 1.25,4.15,10.15
- దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
BVK MULTIPLEX ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

సహనం ఆడపిల్ల సొంతం

- ప్రపంచాన్ని మార్చే వజ్రాయుధం చదువు
- ఆడపిల్లకు ఆత్మవిశ్వాసం ఎంతో ముఖ్యం
- మహిళలకు పోలీసు శాఖ అండగా ఉంటుంది
- జడ్పీ చైర్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డి, కలెక్టర్ దివ్యదేవరాజన్, ఎస్పీ అన్నపూర్ణ

వికారాబాద్ అర్బన్ : భూమికున్నంత సహనం ఆడ పిల్లల్లోనే ఉంటుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక సత్యభారతి ఫంక్షన్ హాల్‌లో సబితా ఆనంద్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా - సాధికారత అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేడు ఆడ పిల్లలను సంప్రదాయాలు, కట్టుబాట్ల పేరిట స్త్రీ, పురుషులను వేర్వేరుగా చూస్తున్నారని అన్నారు. సమాజాన్ని ముందుకు నడపడంలో మహిళ పాత్ర ఎంతో కీలకమన్నారు. ఇందిరాగాంధీ, కిరణ్‌బేడి, రాణి రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయిలను ప్రతి ఆడపిల్ల ఆదర్శంగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. చాలా మంది ఆడ పిల్లలు పదోతరగతి తరువాత చదువుకు దూరమవుతున్నారన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఏది సాధించాలన్నా విద్యను ఒక ఆయుధంగా గుర్తించాలని, ఎంత వరకు అవకాశం ఉంటే అంత వరకు ఉన్నత చదువులు చదువుకోవాలని ఆమె సూచించారు. మహిళలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటున్నదని, కల్యాణలక్ష్మి పథకం అందుకు ఉదాహరణగా చెప్ప వచ్చన్నారు. ఎంచుకున్న రంగాన్ని పూర్తి బాధ్యతతో నిర్వ హించే వారిలోమహిళలే ముందు ఉంటారని ఆమె గుర్తు చేశారు. వ్యాపారాల్లో సైతం మహిళలు రాణిస్తున్నారని, ఏ రంగం ఎంచుకున్నా ధైర్యం, ఆత్మ విశ్వాసం ఉండాలని ఆమె సూచించారు. విద్యార్థినులు ఫోన్లలో ఫేస్‌బుక్, వాట్సప్, టీవీలని కాలక్షేపం చేయకుండా తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాలని, వారి ఆకాంక్షల మేరకు ఉన్నత స్థాయికి ఎదిగి మీతో పాటు తల్లిదండ్రులకు సమాజంలో మంచి గుర్తింపు తీసుకు రావాలని అన్నారు. సమాజం కోసం ఆలోచించి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఆమె కార్య క్రమం నిర్వాహకులు సబితా ఆనంద్ దంపతులను అభినందించారు. కలెక్టర్ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానని అన్నారు. ప్రతి మనిషికి ఒక టర్నింగ్ పాయింట్ అనేది ఉంటుందని, దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. చదువుకుని సమాజ సేవకు ఉపయోగపడాలని ఆమె సూచించారు. ఎస్పీ అన్నపూర్ణ మాట్లాడుతూ, ఆడ పిల్లలను శక్తి స్వరూపులుగా పిలువడం జరుగుతుందని, అనేక దశలను దాటుకుంటూ ముందుకు సాగుతారని, కూతురుగా, అమ్మగా, అత్తగా, అవ్వగా ఎదుగుతారని ఆమె గుర్తు చేశారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రుల విశ్వాసం, ఉపాధ్యాయుల నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలన కోసం కృషి చేయాలని, ఎక్కడైనా బాల్య వివాహాలు చేస్తుంటే చైల్డ్‌లైన్ 1098కు సమాచారం అందించాలని, లేదా, 100 పోలీసు సిబ్బందికి సమాచారం అందించాలన్నారని సూచించారు. ఎంచుకున్న రంగాన్ని సాధించాలంటే వందశాతం కష్ట పడాలన్నారు. జిల్లాలో మూడు షీ బృందాలు పనిచేస్తు న్నాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ సామల భాగ్యలక్ష్మి ఎల్లా రెడ్డి, జడ్పీటీసీ ముత్తహార్ షరీఫ్, ఎంపీడీవో సత్తయ్య, మాజీ జడ్పీటీసీ మహిపాల్‌రెడ్డి, డాక్టర్ మెతుకు ఆనంద్, డాక్టర్ సబితా ఆనంద్, ఆయా కళాశాలల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దివ్యదేవరాజన్

పోటీ పరీక్షలకు వేదిక గ్రంథాలయం

- రాష్ట్ర పౌర గ్రంథాలయాల శాఖ డైరక్టర్ రమణకుమార్

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్)

నిరుద్యోగ యువత వివిధ పోటీ పరీక్షల్లో విజయం సాధించేందుకు దోహదపడే కేరీర్ గైడెన్స్ కేంద్రాలుగా గ్రంథాలయాలను తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పౌర గ్రంథాలయాల శాఖ డైరక్టర్ సీహెచ్ రమణకుమార్ తెలిపారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతీ యువకులకు ఓ వేదికగా మారాలన్నదే తమ ప్రయత్నమని ఆయన అన్నారు. ఏయే పుస్తకాలు అవసరమనేది గ్రంథాలయాల్లో అందజేయాలని ఆయన సూచించారు. ఆన్ డిమాండ్ పుస్తకాలు సాధ్యమైనంత త్వరగా గ్రంథాలయాల్లో ఉండేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇదిలా ఉంటే, టీశాట్ ద్వారా టెలీకాస్ట్ అవుతున్న కార్యక్రమాలను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకుని తమ విజ్ఞానాన్ని విస్తృత పరుచుకోవాలని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కోసం వికారాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో టా శాట్ కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకు వ స్తున్నామని ఆయన తెలిపారు. ఇదిలా ఉంటే, గ్రంథాలయాల డిజిటలైషన్ ప్రక్రియ ఎంత వరకు వచ్చిందని ఆయనను ప్రశ్నించగా, రాష్ట్ర స్థాయిలో డిజిటలైజేషన్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. అరుదైన, చాలా పురాతనమైన పుస్తకాలను భద్రపరిచేందుకు డిజిటలైజేషన్ చేయడం జరుగుతోందని ఆయన తెలిపారు. గ్రంథాలయంలో ఏ వరుసలో ఏ పుస్తకాలు ఉన్నాయనేది కేటలాగ్‌లో నమోదు చేయకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలతో పాటు వికారాబాద్ జిల్లాలోని గ్రంథాలయాలకు సంబంధించిన సమాచారాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. వివిధ ఫైళ్లు, రికార్డులు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వెంట గ్రంథాలయ సంస్థ సిబ్బంది లక్ష్మప్ప, రమేష్, సరిత, ముంతాజ్, వెంకటలక్ష్మి, విజయకుమార్ తదితరులు ఉన్నారు. కాగా పదిహేను, ఇరవై సంవత్సరాలుగా పనిచేస్తున్న తమ సేవలను గుర్తించి తమకు న్యాయం చేయాలని పార్ట్‌టైమ్ స్వీపర్లు రాష్ట్ర పౌర గ్రంథాలయాల శాఖ డైరక్టర్ రమణకుమార్‌కు విజ్ఞప్తి చేశారు. తాము ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్నా తమ సేవలను గుర్తించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.


మ్యాగజైన్ సెక్షన్‌లో పుస్తకాలు పరిశీలిస్తున్న రమణకుమార్

కలెక్టర్‌కు సీఎం ప్రశంసలు

- రెడ్డి హాస్టల్ భూసేకరణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని కితాబు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)

రెడ్డి హాస్టల్ నిర్మాణానికి భూసేకరణ విషయంలో జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావు ఎంతో చిత్తశుద్ధితో పని చేశారని సీఎం కేసీఆర్ ప్రశంసించారు. రాజా బహదూర్ వెంకటరామారెడ్డి 148 జయంతి వేడుకల సందర్భంగా బుద్వేల్‌లో నిర్మిస్తున్న రెడ్డి హాస్టల్ నిర్మాణానికి సీఎం కేసీఆర్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్వేల్‌లో రెడ్డి హాస్టల్ నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించి ఇచ్చే విషయంలో కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అతి తక్కువ కాలంలోనే మంచి ప్రాంతాన్ని ఎంపిక చేసి భూమి అప్పగించారని అభినందించారు. కలెక్టర్ సోదరి రెడ్డి హాస్టల్ లోనే ఉండి చదువుకున్నారని అందుకే ఆయన రెడ్డి హాస్టల్‌పై గౌరవంతో ప్రభుత్వం చెప్పిన వెంటనే ఆలస్యం చేయకుండా స్థలం చూశారని చెప్పారు. అబిడ్స్‌లోని రెడ్డి హాస్టల్ ఇరుకుగా మారిందని దీని కోసం శివార్లలో స్థలం చూడాలని కలెక్టర్ రఘునందన్‌రావుకు చెప్పానని అయితే ఆయనరాజా బహదూర్ వెంకటరామారెడ్డి అంటే తనకే అభిమానమేనని చెప్పారని అన్నారు. నీకెందుకు అభిమానమని కలెక్టర్‌ను అడిగితే తన సోదరి రెడ్డి హాస్టల్‌లోనే చదువుకుందని అందుకే అభిమానమని చెప్పారన్నారు. ఈ కాలేజీలో అవకాశం దక్కకుంటే ఆమె చదువుకునేది కాదని చెప్పారన్నారు. వెంకటరామారెడ్డిని ప్రాంతాలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రజలు అభిమానిస్తారని సీఎం చెప్పారు. అలాగే జిల్లాకు చెందిన కొండా వెంకటరంగారెడ్డి కూడా విద్యావికాసానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

సీఎం హయాంలోనే అభివృద్ధి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకా శ్‌గౌడ్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రెడ్డి వసతి గృహం నిర్మాణం కోసం పది ఎకరాలు, రూ.10కోట్లు కేటాయించడం సంతోషకరమన్నారు. కేసీఆర్ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద రూ.100 కోట్లు కేటాయించాలని సీఎంకు వినతిపత్రం అందజేశారు.

హరితతోరణం.. ఆహ్లాదకరం


రోడ్డు పక్కన ఏపుగా పెరిగిన పతంగి చెట్లు

మండల పరిధిలోని వీరన్నపేట గ్రామం నుంచి చేగిరెడ్డిఘనపూర్ గ్రామం వరకు వెళ్లే దారిలో గతేడాది హరిత హారం కార్యక్రమంలో భాగంగా రోడ్లకు ఇరువైపులా నాటిన పతంగి చెట్లు రోడ్డుకు పచ్చని తోరణంగా పెరిగాయి. వర్షాలు అంతంత మాత్రంగానే కురిసినా ట్యాంకర్ ద్వారా నీరు అందించడంతో మొక్కలు ఏపుగా పెరిగాయని వీరన్నపేట ఫీల్డ్‌అసిస్టెంట్ లక్ష్మయ్య తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన మొక్కలు ఏపుగా పెరగడంతో పచ్చనిహారంలా కనబడుతూ చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

\- చౌదరిగూడ